గణేశ్ నిమజ్జనోత్సవాలకు

విస్తృత ఏర్పాట్లు...

- శాంతియుతంగా ఉత్సవాలు జరుపుకోవాలి
- కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి,కరీంనగర్ 3లో



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

కరీంనగర్ 20

మంగళవారం ○ 29-8-2017





అర్బన్ బ్యాంకు ఎన్నికలకు

మోగిన నగారా

- సెప్టెంబర్ 5న నామినేషన్ల స్వీకరణ
- 7న ఉపసంహరణ
- 14న ఎన్నికలు
- పావులు కదుపుతున్న కాంగ్రెస్, టీఆర్ఎస్

కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంకు పాలకవర్గ ఎన్నికల నగారా మోగింది. స్పెషల్ ఆఫీసర్, సహకారశాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కె మాధవరావు నోటిఫికేషన్ విడుదల చేశారు. సెప్టెంబర్ 5న నామినేషన్లు స్వీకరిస్తారు.. 14న ఎన్నికలు నిర్వహిస్తారు.. బ్యాంకు ప్రారంభం నుంచి ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్యానలే గెలుపొందుతూ వస్తోంది.. ఈ సారి టీఆర్ఎస్ పార్టీ ఎలాగైనా అర్బన్ బ్యాంక్‌పై గులాబీ జెండా ఎగురవేయాలని వ్యూహాలు రూపొందిస్తోంది.. మాజీ అధ్యక్షుడు కర్ర రాజశేఖర్ వరుసగా రెండుసార్లు చైర్మన్‌గా గెలుపొందారు.. మూడోసారి బరిలో నిలిచేందుకు ఆసక్తి చూపుతున్నారు.. ఆయన సోదరుడు కర్ర సూర్యశేఖర్‌ను ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రత్యేక పాలక వర్గంలో డైరెక్టర్‌గా నియమించారు.. దీంతో వీరిద్దరి మధ్యే పోటీ జరిగే అవకాశం ఉంది.. అర్బన్ బ్యాంకుకు కరీంనగర్, జగిత్యాలలో రెండుశాఖలున్నాయి. కరీంనగర్‌లో 10,715 మంది సభ్యులు, జగిత్యాలలో 2,892 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఐదేళ్ల పదవీకాలం కోసం బ్యాలెట్ పద్ధతిలో 12 మందిని డైరెక్టర్లుగా ఎన్నుకుంటారు. డైరెక్టర్ల తొలి సమావేశంలో చైర్మన్, వైస్ చైర్మన్లను వారిలో నుంచి ఎన్నుకుంటారు. బ్యాంకులో సభ్యత్వం కలిగిన ఇద్దరిని కో అప్షన్ సభ్యులుగా ఎన్నుకుంటారు.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి,కరీంనగర్ 6లో





నిధులు.. విధులూ లేవు

- ఉత్సవ విగ్రహాలుగా ప్రజాప్రతినిధులు
- మొక్కుబడిగా సమావేశాలు
- ఎక్కడి సమస్యలు అక్కడే...
- నిర్వీర్యమవుతున్న 'జడ్పీ'
- నేడు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

- కరీంనగర్ టౌన్ 8లో

తేనెల తేటల తెలుగు

- ప్రాచీన భాషకు పట్టం కట్టాల్సిందే
- నేడు తెలుగు భాషా దినోత్సవం

-కరీంనగర్ కల్చరల్ 20లో



అనుమానితులపై నిఘా

- ఠాణాల్లో 'హిస్టరీషీటర్స్'కు కౌన్సెలింగ్
- తహసీల్దార్ ఎదుట బైండోవర్...
- గణేష్, బక్రీద్ పండుగల నేపథ్యంలో బ్లూకోల్ట్స్ గస్తీ తీవ్రతరం...

-కరీంనగర్ క్రైం 6లో



- అరకొర వసతుల మధ్య అద్భుత ప్రతిభ చూపుతున్న క్రీడాకారులు
- నేడు జాతీయ క్రీడా దినోత్సవం



ఒకటే గమ్యం...

-కరీంనగర్ స్పోర్ట్స్

సెలవుల అనంతరం

పోస్టింగ్ నిబంధనలు...

జగిత్యాల టౌన్ : ప్రభుత్వ ఉద్యోగులు వివిధ కారణాలతో సెలవులో వెళ్లి ముగిసిన తర్వాత ప్రధాన కార్యాలయంలో పోస్టింగ్ కోసం దరఖాస్తు చేసుకుని కొంతకాలం వేచి ఉంటే దాన్ని 'తప్పని నిరీక్షణ' అంటారు. ప్రాథమిక నిబంధన (ఎఫ్.ఆర్) 9(13) ప్రకారం ఉద్యోగి సెలవు అనం తరం పోస్టింగ్ కోసం నిరీక్షించిన కాలాన్ని డ్యూటీగా పరిగణించి జీతభ త్యాలు ఇవ్వాలి. 'తప్పని నిరీక్షణ' కాలాన్ని డ్యూటీగా ప్రభుత్వం పరిగ ణించడం వలన ప్రభుత్వ ఖజానాపై అధిక భారం పడుతుందని సత్వరమే ఫైళ్లను పరిష్కరించాలని అన్ని శాఖల అధీకృత అధికా రులందరికీ నిర్దిష్టమైన సూచనలు జారీ చేసింది. ఉద్యోగి డ్యూటీలో ఉన్నప్పుడు ఏ జీత భత్యాలకు అర్హుడో సెలవుల అనంతరం పోస్టింగ్‌లో చేరితే అంతే జీతభత్యాలు ఇవ్వాలి. ప్రతిస్థాయిలో మూడు రోజుల కంటే ఎక్కువ ఫైల్ ఉంచుకున్న వారు బాధ్యులు అవుతారు. 30రోజుల కంటే ఎక్కువ కంపల్సరీ వేట్‌గా పరిగణించాల్సి వస్తే నాన్ గెజిటెడ్ ఉద్యోగులకైతే శాఖాధిపతి మూడు రోజుల కంటే ఎక్కువ కాలం ఫైల్‌ను ఉం చుకున్న వారందరినీ గుర్తించి వారికి వారి బాధ్యత ఆధారంగా కంపల్సరీ వేట్‌కు అయ్యే మొత్తమును ఆఅధికారి నుంచి రాబట్టేందుకు ఉత్తర్వులు ఇవ్వాలి. ఆతర్వాతే ఆర్థికశాఖకు నిర్ణీత ఫారంలో ప్రతిపాదనలు పంపాలి. కంపల్సరీ వేట్ గురించి తెలుత జీవో నెం.48, ఆర్థికశాఖ తేదీ 24-03-1981న జారీ చేసింది. 30రోజుల లోపల ప్రభుత్వానికి ప్రతిపా దనలు పంపాల్సిన అవసరం లేదు. ప్రభుత్వ ఉద్యోగి తన తప్పిదం లే కుండా కొత్త స్టేషన్‌లో చేరకపోతే (పరిపాలన కారణాల వలన) శాఖాధిపతి 30రోజుల వరకు జాయినింగ్ టైంగా ఎఫ్ఆర్ 106(5) పరిగణించే అవకాశం ఉంది. అధికారులు ఈ విష యంలో సరైన చర్యలు తీసుకునేందుకు ఆర్థికశాఖ సర్క్యులర్ మెమో నెం. 56300-ఏ/210/ఎఫ్ఆర్ఐ/2005 తేదీ 16-03-2005 ద్వారా ఆదేశాలు ఇచ్చింది. అధికారులు మూడు రోజుల వ్యవధి కంటే ఎక్కువ ఫైల్‌ను ఉంచుకున్న వారికి వారి నుంచే రికవరీ ఉత్తర్వులు ఇచ్చి ఫైనాన్స్‌కు పంపాలి. ఇందులో ఏ మాత్రం సడలింపునకు తావు లేదని సర్క్యులర్‌లో ఆర్థికశాఖ పేర్కొంది. సెలవులో నుంచి వచ్చిన, ఏ ఇతర కారణాల వలన వచ్చిన ఉద్యోగికి పోస్టింగ్ ఇవ్వకపోతే సంబంధిత ఉద్యోగులు మూడు రోజులకు మించి ఫైల్‌ను పరిష్కరించకుండా దగ్గర ఉంచుకుంటే ఆ రోజులను లెక్కగట్టాలి. సరిపడే జీతభత్యాలను లెక్కకట్టి ఆ మొత్తమును ఆ అధికారి దగ్గర నుంచి నిష్పత్తి ప్రకారంగా రాబట్టుటకు ఉత్తర్వులు ఇవ్వాలి.

ఉద్యోగ పర్వం

నిబంధనలు కార్యరూపం దాల్చడం లేదు

● భోగ శశిధర్, టీఎన్జీవోల జగిత్యాల జిల్లా కోకన్వీనర్



ప్రభుత్వ నిబంధనలు కార్యరూపం దాల్చడం లేదు. ప్రత్యేకంగా శాఖాధి పతుల కార్యాలయాల్లో ఉద్యోగి నుంచి సెలవు దరఖాస్తు ఇష్టపూర్వకంగా గాని, ఒత్తిడి తీసుకువచ్చిగాని సెలవు గా పరిగణిస్తున్నారు. ఈ విషయాల్లో ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలకు విన్నవిం చుకుంటే తగిన న్యాయం చేసేలా చర్యలు చేపడుతాం. ఉద్యోగు లకు ఏ సెలవులు లేకపోతే జీతభత్యాలు లేని సెలవుగా పరిగణించుకోవచ్చు.

అదరగొట్టే: విండోస్ 10 ఫీచర్లు

● కొత్త వర్షన్‌లో ఎన్నో ఆప్షన్లు ● ఆకట్టుకుంటున్న లేటెస్ట్ ఆపరేటింగ్ సిస్టమ్

కోరుట్ల: 'మైక్రోసాఫ్ట్ విండోస్'.. అప్పట్లో విండోస్, కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ మార్కెట్‌లోకి ప్రవేశపెట్టడం ఓ పెను సంచలనం.. ప్రపంచంలోనే ఎక్కువ కంప్యూటర్లలో వినియోగిస్తున్న ఆపరేటింగ్ సిస్టమ్ 'మైక్రోసాఫ్ట్ విండోస్'.. ఇప్పటికీ కంప్యూటర్ 'ప్లాట్‌ఫామ్'లో 'మైక్రోసాఫ్ట్ విండోస్'దే పైచేయిగా నిలుస్తోంది. ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్లను ప్రవేశపెడుతు వినియోగదారులను ఆకట్టుకుంటోంది. మైక్రోసాఫ్ట్ 'ఎంఎస్ - డాస్' ఆపరేటింగ్ సిస్టమ్‌తో మొదలై 'జీయూఐ' (గ్రాఫికల్ యూజర్ ఇంటర్‌ఫేస్) ఆపరేటింగ్ సిస్టమ్‌గా ప్రపంచంలోనే నంబర్‌వన్ ఆపరేటింగ్ సిస్టమ్‌గా ఉంది. ఇటీవల 'మైక్రో సాఫ్ట్' ప్రవేశ పెట్టిన 'విండోస్-10' ఆపరేటింగ్ సిస్టమ్ వినియోగదారులను విశేషంగా ఆకట్టుకుంటోంది. 'విండోస్-10'లో కొత్తగా వచ్చిన ఫీచర్లపై 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న ప్రత్యేక కథనం..

'విండోస్-10' పనిచేయాలంటే...

మీ పర్సనల్ కంప్యూటర్ లేదా ల్యాప్‌టాప్, ట్యాబ్లెట్‌లలో 'విండోస్-10'ను వినియోగించాలంటే కొన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలి. విండోస్-10 అప్‌గ్రేడ్ చేసుకునే ముందు మీ సిస్టమ్‌లో అప్పటికే విండోస్-7 లేదా విండోస్-8.1 వినియోగించి ఉండాలి. దీంతో ఎలాంటి ఇబ్బంది లేకుండానే విండోస్-10కు అప్‌గ్రేడ్ అవ్వవచ్చు. విండోస్-10 ఇన్‌స్టాల్ చేసుకునే కంప్యూటర్,ల్యాప్‌టాప్‌లలో మినిమమ్ రిక్వైర్‌మెంట్‌లు కలిగి ఉండాలి. కంప్యూటర్‌లో 1జీహెచ్‌జెడ్ ప్రాసెసర్, కనీసం 1జీబీ ర్యామ్, 16 జీబీ హార్డ్‌డిస్క్ స్పేస్‌ను కలిగి ఉండాల్సి ఉంటుంది. వీటిని పరిగణలోకి తీసుకోకుండా మీరు 'విండోస్-10'ను అప్‌గ్రేడ్ చేయడానికి ప్రయ త్నిస్తే కుదరదు. దీనికి తోడు ఒక్కోసారి డాటా కూడా తొలగిపోయే ప్రమాదాన్ని కొనితెచ్చుకునే అవకాశముంది. ఇన్ స్టాల్ చేసేముందే ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకుంటే 'విండోస్-10' సేవలను ఆనందించవచ్చు.

కొత్త ఫీచర్లు ఇవే...

ఇటీవల విడుదలైన 'విండోస్-10' ఆపరేటింగ్ సిస్టమ్ ఫీచర్లు వినియోగదారులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం ఈ ఆపరేటింగ్ సిస్టమ్ గురించి ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఇప్పటికే సు మారు 1.5 కోట్ల మంది వినియోగదారులను 'విండోస్-10' కలిగి ఉంది. వచ్చే రెండు, మూడేళ్లలో వంద కోట్ల డివైస్‌లలో 'విండోస్-10' ఆపరేటింగ్ సిస్టమ్‌ను ఇన్‌స్టాల్ చేసుకుంటారని సంస్థ అంచనా వేస్తోంది.

● విండోస్-8లో టచ్‌స్క్రీన్‌లో కూడా ఉపయోగించ గలిగిన కొన్ని ఫుల్‌స్క్రీన్ అప్లికేషన్లను మైక్రోసాఫ్ట్ ప్రవేశ పెట్టింది. కానీ 'విండోస్-10' ఆపరేటింగ్ సిస్టమ్‌లో వీటిని ఐచ్ఛికంగా మార్చారు. 'విండోస్-10'ను డెస్క్‌టాప్, ట్యాబ్లెట్, స్మార్ట్‌ఫోన్‌లో కూడా ఎలాంటి మార్పు లేకుండా వినియోగించుకునే అవకాశం కల్పిస్తుండడంతో వినియోగదారులు ఆసక్తి చూపుతున్నారు.

● విండోస్-10లో పాతతరం విండోస్‌లోని స్టార్ట్‌అప్ మెనూను తిరిగి ప్రవేశపెట్టారు. విండోస్-8లో ఫుల్ స్క్రీన్ స్టార్ట్‌మెనూ ప్రవేశపెట్టారు. చాలా మంది ఈ మెనూను ఇష్టపడడం లేదని తేలడంతో విండోస్-10లో కొత్తగా స్టార్ట్‌అప్ మెనూను ప్రవేశ పెట్టారు. ఇప్పుడు కావాలనుకున్న వారు 'ఫుల్‌స్క్రీన్' మెనూను కూడా వినియోగించుకోవచ్చు.

● విండోస్-10లో 'కార్టానా' అనే కొత్త అప్లికేషన్‌ను అభి వృద్ధి చేశారు. దీని ప్రత్యేకత గొంతు శబ్దం గుర్తిం చడం. 'విండోస్-10' సిస్టమ్ ఎదుట కూర్చొని మనం ఇచ్చే ఆజ్ఞలను వింటుంది. మన అవసరాలను బట్టి ఎప్పటికప్పుడు స్పందిస్తుంది. ఏదైనా మెయిల్‌ను పంపించడానికి 'కార్టానా'ప్రత్యేకంగా ఉపయోగపడనుంది. మనం ఆజ్ఞాపించడమే ఆలస్యంగా 'బార్'లోని ఇంటర్నెట్‌లో ఆ వాణిజ్య సంస్థకు సంబంధించిన వివరాలను వెంటనే ఆటోమెటిక్‌గా సేకరిస్తుంది. దీని ద్వారా ఒకే ఒక క్లిక్ ద్వారా ఎక్కడికైనా సులభంగా మెయిల్ పంపించుకోవచ్చు.

● విండోస్ స్టోర్‌లోని యూనివర్సల్ యాప్స్‌ను ఒక్కసారి డౌన్‌లోడ్ చేసుకుంటే... విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్‌తో పనిచేసే డివైస్‌లన్నింటిలో ఇంటిగ్రేట్ అవుతాయి. ఇది వరకు విండోస్ డెస్క్ టాప్‌లకు మాత్రమే ఓపెన్‌గా ఉండేది. తరువాత ట్యా బ్స్‌కు, ప్రస్తుతం మైక్రోసాఫ్ట్ మొబైల్‌కు ఓఎస్ అయింది. ఇలా మూడింటిలోనూ ఏ డివైస్‌కు తగినట్లుగా ఆ డిస్‌ప్లేను 'విండోస్-10'లోనే చూడ గల ము. మరే ఇతర ఆపరేటింగ్ సిస్టమ్‌లో ఇలాంటి ఫీచర్ లేదు.

● సాధారణంగా గూగూల్ క్రోమ్, ఫైర్‌ఫాక్స్‌లతో పాటు విండోస్‌లో డిఫాల్ట్‌గా వచ్చే 'ఇంటర్నెట్ ఎక్స్‌ప్లోరర్' ఉంటుంది. 'విండోస్-10'లో ఇందుకు భిన్నంగా 'మైక్రోసాఫ్ట్ ఎడ్జ్' అనే కొత్త బ్రౌజర్‌ను అభివృద్ధి చేశారు. ఇందులో అత్యాధునిక బ్రౌజర్లలో ఉన్న ఆప్షన్లు అన్నీ ఉంటాయి.



విండోస్-10 ఆప్షన్లు






విండోస్-10 లోగో

కొండగట్టు ఆలయ సమాచారం

కొండగట్టు శ్రీఆంజనేయస్వామి దేవస్థానంలో పూజల వివరాలు

మల్యాల:

1) ఉదయం 4 గంటలకు సుప్రభాతం
2) ఉదయం 4 గంటల నుంచి 5గంటల 30 నిమిషముల వరకు ఆరాధన
3) ఉదయం 5.30 నిమిషముల నుంచి 6 వరకు బాల భోగ నివేదన, హారతి అనుసంధానం.
4)ఉదయం 6 నుంచి సాయంత్రం 4 వరకు ధర్మదర్శనం.
5)ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఆర్జిత సేవలు, నిత్యహారతులు, అభిషేకాలు, అష్టోత్తర శతనామార్చన, సత్యనారాయణస్వామి వ్రతాలు.
6)మధ్యాహ్నం 12గంటల నుంచి 12గంటల 30 నిమిషముల వరకు మహానివేదన, రాజభోగం.
7) మధ్యాహ్నం 12గంటల 30 నిమిషముల నుంచి ఒంటిగంట 30 నిమిషముల వరకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ.
8) మధ్యాహ్నం ఒంటి గంట 30 నిమిషముల నుంచి సాయంత్రం



4గంటల 30 నిమిషముల వరకు అష్టోత్తర శతనామార్చన, ధర్మదర్శనం.
9)సాయంత్రం 4గంటల 30 నుండి 6గంటల వరకు స్వామి వారి ఆరాధన, నివేదన అనుసంధానం.
10) సాయంత్రం 6నుంచి రాత్రి 8గంటల వరకు ధర్మదర్శనం, కుంకుమార్చన.
11) రాత్రి 8గంటల 30 నిమిషములకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ, కవట బందనం, ఆలయం మూసివేత.

పాతపెన్షన్‌తోనే ఉద్యోగులకు భద్రత

● రాపర్తి నర్సయ్య, టీఎస్‌సీపీఎస్‌ఈయు జిల్లా ఉపాధ్యక్షుడు

రాయికల్ : కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంతో ఉద్యోగులకు తీవ్రనష్టం వాటిల్లుతోంది. రాష్ట్రంలో చాలా మంది సీపీఎస్ ఉద్యోగులు మరణించారు. పదవీ విరమణ పొందారు. గ్రాట్యూటీ లేకపోవడం వల్ల సహాయం అందడం లేదు. పదవీ విరమణ పొందిన తర్వాత సీపీఎస్ ఉద్యోగులకు ప్రయోజనాలు తక్కువే. ఒకే కార్యాలయం, పాఠశాలల్లో పనిచేసే ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ పాతపెన్షన్ వర్తింపజేయాలి. పాతపెన్షన్‌తోనే ఉద్యోగులకు వారి కుటుంబాలకు భద్రత, ఉద్యోగుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సీఎం పాతపెన్షన్ పునరుద్ధరిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాం. పాతపెన్షన్ కోరుతూ సెప్టెంబర్ 1న సామూహిక సెలవులు పెట్టి జిల్లా కేంద్రాల్లో జరిగే నిరసన దీక్షలో ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొనాలి.



ఉద్యోగి వాయిస్

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

●జిల్లా రెవెన్యూ అధికారి ఆయేషా మస్రత్ ఖానం

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: ప్రతి సోమవారం డయల్ యు వర్ కలెక్టర్ కార్యక్రమంలో ప్రజలు విన్నవించే సమస్యలకు జిల్లా అధికారులు అధిక ప్రాధాన్యతనిచ్చి వెంటనే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఆయేషా మస్రత్ ఖానం అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో ఆర్థిక ఇబ్బందులవల్ల దూరప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికిరాలేకపోయిన వారి కోసం ప్రతి సోమవారం డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం ఉదయం 10 నుంచి 10:30 గంటల వరకు నిర్వహిస్తూ ఫోను ద్వారా ప్రజలు తెలిపే సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వీణవంక మండలం నర్సింగాపూర్ నుంచి స్వరూప మాట్లాడు తూ ఇందిరమ్మ ఇల్లు బిల్లులు ఇంత వరకు రాలేదని తెలుపగా పరిశీలించి తమ ఖాతాలో జమ చేస్తామన్నారు. జమ్మికుంట మండలం కోరెపల్లి నుంచి ప్రకాశ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపి రెండు నెలలు గడుస్తున్నా చర్యలు తీసుకోలేదని తెలుపగా విచారణ నివేదిక అందగానే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రామడుగు మండలం గోపాల్‌రావుపేట నుంచి రాజయ్య, తిమ్మాపూర్ మండలం నుంచి తిరుమల మాట్లాడుతూ తమకు పింఛన్ మంజూరు కాలేదని తెలుపగా పరిశీలించి మంజూరు చేస్తారని తెలిపారు. తిమ్మాపూర్ మండలం రామహనుమాన్‌నగర్ నుంచి రమేశ్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రం సరిగా నడవడం లేదని రికార్డులలో ఎక్కువ మందిని చూపిస్తున్నారని తెలుపగా, వెంటనే తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని సంక్షేమాధికారిని డీఆర్వో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రాజేశం, డీఆర్‌డీవో వెంకటేశ్వర్లు, డీఈవో రాజీవ్, జడ్పీ సీఈవో పద్మజారాణి, జిల్లా వ్యవసాయాధికారి శ్రీధ ర్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అంబాజి, ఆర్డీవో రాజాగౌడ్, కలెక్టరేట్ పాలనాధికారి రవీందర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గణేశ్ నిమజ్జనానికి విస్తృత ఏర్పాట్లు

● శాంతియుతంగా జరుపుకోవాలి ● జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: జిల్లాలో సెప్టెంబర్ 3న జరిగే గణేశ్ నిమజ్జనానికి విస్తృత ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్‌రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ కె శశాంక, వివిధ పార్టీల ప్రతినిధులు, జిల్లా అధికారులతో గణేశ్ నిమజ్జనోత్సవం ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్‌లోని గణేశ్ విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు మానకొండూర్ చెరువు, కొత్తపల్లి చెరువు, చింతకుంట ఎస్సారెస్పీ కాలువ, అల్గునూర్ వద్దగల ఎస్సారెస్పీ కాలువలను గుర్తించామని తెలిపారు. మానకొండూర్ చెరువు వద్ద డీఆర్‌డీవో వెంకటేశ్వర్‌రావును, కొత్తపల్లి చెరువు వద్ద వయోజన విద్యా శాఖ ఉపసంచాలకుడు జయశంకర్‌ను, చింతకుంట ఎస్సారెస్పీ కాలువ వద్ద జిల్లా పంచాయతీ అధికారి బి నారాయణను, అల్గునూర్ వద్దగల ఎస్సారెస్పీ కాలువ వద్ద జిల్లా వ్యవసాయశాఖ అధికారి వి శ్రీధర్‌ను నోడల్ అధికారిగా నియమిస్తున్నట్లు తెలిపారు. మానకొండూర్ చెరువును నీటితో


హాజరైన వివిధ శాఖల అధికారులు

నింపాలని ఎస్సారెస్పీ ఎస్ఈని కలెక్టర్ ఆదేశించారు. ఎస్సారెస్పీ నుంచి నీటిని విడుదల చేసి కొత్తపల్లి చెరువును నింపి, చింతకుంట కెనాల్ వద్ద నిల్వ చేయడానికి మంత్రి ఈటల రాజేందర్‌తో సంప్రదించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. వినాయక విగ్రహాల నిమజ్జనానికి రెండు రోజుల ముందు నుంచి మద్యం షాపులు మూసివేయాలని, నగరంలో మద్యం ఒకేసారి బల్క్‌గా అమ్మకాలు జరుపకుండా చూడాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్‌ను, అంబులెన్సులను సిద్ధంగా ఉంచాలని డీఎం హెచ్‌వోను ఆదేశించారు.

ఎస్సారెస్పీ నుంచి 3 వేల క్యూసెక్కుల నీరు

ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ ఎస్సారెస్పీ నుంచి మూడు వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని మంత్రి ఈటల రాజేందర్‌తో మాట్లాడగా ఆయన ఒప్పుకున్నారని తెలిపారు నగర మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ మాట్లాడుతూ అన్ని పండుగలు సమానమేనని నగరంలో అన్ని పండుగలను విద్యుత్ దీపాల అలంకరణతో ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు.

పటిష్ఠ బందోబస్తు

పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం గణేశ్ నిమజ్జనం, బక్రీదు పండుగ ఒకేసారి వస్తున్నందున పటిష్ఠమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, ప్రజలు పండుగలను శాంతియుతంగా, సంతోషంగా జరుపుకోవాలని కోరారు. కరీంనగర్‌లో ఈ సంవత్సరం 1,450 గణేశ్ విగ్రహాలను ఏర్పాటు చేశారని, అన్ని విగ్రహాలను జియో ట్యాటింగ్ చేశామని తెలిపారు. గణేశ్ నిమజ్జనాన్ని పర్యవేక్షించడానికి 200 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ శశాంక, డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేశ్, ఆర్డీవోలు రాజాగౌడ్, చెన్నయ్య, డీఎం హెచ్‌వో డాక్టర్ రాజేశం, వీహెచ్‌పీ ప్రతినిధులు నవనీతరావు, రాజేందర్ రెడ్డి, అర్బన్ బ్యాంకు మాజీ చైర్మన్ కర్ర రాజశేఖర్, డీఆర్‌డీవో వెంక టేశ్వర్‌రావు, అధికారులు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ వర్తింపజేయాలి

●ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

సుభాష్‌నగర్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్) విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి(జాక్టో) డిమాండ్ చేసింది. సోమవారం జాక్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 1న పెన్షన్ విఘాత దినంగా భావించి భోజన విరామ సమయంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. పెన్షన్ భిక్ష కాదు ఉద్యోగి హక్కు అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానాన్ని అనుసరించి తెలంగాణ ప్రభుత్వం 653, 654, 655 జీవోలను వెంటనే రద్దు చేసి సెప్టెంబర్ 1, 2004లో నియామకమైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు కటకం రమేశ్, సుంకిశేల ప్రభాకర్‌రావు, పీఆర్టీయూ తెలంగాణ అధ్యక్ష, కార్యదర్శులు పల్లెపాటి వేణుగోపాల్ రావు, చొల్లేటి శ్రీనివాస్, టీటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు బానోత్ మోహన్ నాయక్, ఎంఏ ఖాద్రీ, టీడీటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎల్లయ్య, ఎస్ రాజమౌళి, టీఆర్‌టీయూ రాజ్‌ఖుమార్, వి వెంకటస్వామి, డి సత్యనారాయణ, సంతోష్‌కుమార్, కె సదానందం, పి కిషన్, బి తిరుపతి, శ్రీరామాంజనేయులు, లక్ష్మణ్‌రావు, సంపత్, రవి, అశోక్‌రావు, ఎస్ రమేశ్, శ్రీనివాసరాజు, తదితరులు పాల్గొన్నారు.

‘విత్‌డ్రా’ ఫారాలు జిరాక్స్ సెంటర్‌లో కొనుక్కోవాలా?

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: జిల్లా చరిత్రలో మొదటిసారి ఒక బ్యాంకు తమ ఖాతాదారులకు ఉచితంగా ఇవ్వాల్సిన ‘విత్‌డ్రా’ ఫారాలను జిరాక్స్ సెంటర్‌లో కొనుక్కోమంటున్నది. చల్లూరు ఆంధ్రా బ్యాంకు శాఖలో గడిచిన నాలుగు నెలలుగా ఖాతాదారులు తమ డబ్బులు తీసుకోవాలంటే రెండు రూపాయలు చెల్లించి జిరాక్స్ సెంటర్‌లో ఫోరం కొనుక్కొంటున్నారు. ప్రతిరోజు రెండు వందలకుపైగా దగ్గర్లోని 10 గ్రామాల నుంచి వచ్చి నగదు లావాదేవీలు నిర్వహిస్తుంటారు. వృద్ధులు, వికలాంగులు సైతం పెన్షన్ డబ్బులు తీసుకునేందుకు వస్తే అదే అవస్థ. స్టేషనరీ లేకుంటే ముద్రించి ఖాతాదారులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని కరీంనగర్ వినియోగదారుల మండలి బ్యాంకు జనరల్ మేనేజర్‌కు ఫిర్యాదు చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో ఖాతాదారులకు ఎలాంటి అసౌకర్యం కల్గించినా, అంబుడ్స్‌మెన్‌కు ఫిర్యాదు చేస్తామని కరీంనగర్ వినియోగదారుల మండలి బాధ్యులు ఎన్ శ్రీనివాస్, ఆర్ చంద్రప్రభాకర్, కె రాంచంద్రారెడ్డి, ముజఫర్, వి లక్ష్మన్‌కుమార్, ప్రకాశ్, గంగాధర్, నారాయణ, హెచ్చరించారు.

వైద్య కళాశాల కోసం

జిల్లా పరిషత్‌లో తీర్మానం చేయాలి

● జడ్పీ చైర్‌పర్సన్‌కు మాజీ ఎంపీ పొన్నం వినతి


జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమకు వినతిపత్రం అందజేస్తున్న పొన్నం ప్రభాకర్

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: కరీంనగర్‌లో ప్రభుత్వ మెడికల్ కళాశాల మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, సీఎం కేసీఆర్‌ను కోరుతూ జిల్లా ప్రజా పరిషత్‌లో తీర్మానం చేయాలని కరీంనగర్ మాజీ ఎంపీ, టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమను కోరారు. సోమవారం ఆయన కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, పార్టీ నాయకులతో కలిసి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తుల ఉమను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మల్యాల జడ్పీటీసీ వీరబత్తిని శోభారాణి, ఎల్కతుర్తి జడ్పీటీసీ చల్లా ప్రగతిరెడ్డి, మల్యాల ఎంపీపీ శ్రీలత, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆకుల ప్రకాశ్, చాడగొండ బుచ్చిరెడ్డి, దేశ వేదం, కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షులు ఒంటెల రత్నాకర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉప్పరి రవి, మల్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్ రాజేశ్వర్ రెడ్డి, నాయకులు చల్ల మల్లారెడ్డి, పొన్నం సత్యం, గుగ్గిళ్ల శ్రీనివాస్, పొన్నం శ్రీనివాస్ పాల్గొన్నారు.

గొర్రెలను తూకం పద్ధతిన పంపిణీ చేయాలి

టవర్‌సర్కిల్: గొర్రెలను ప్రభుత్వం ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘాల ద్వారా తూకం పద్ధతిన పంపిణీ చేయాలని తెలంగాణ గొర్రె ల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం కోరింది. సోమవారం ఈమేరకు కలెక్టర్‌కు సంఘం జిల్లా అధ్యక్షుడు కడారి అయిలయ్య, ప్రధాన కార్యదర్శి కటికిరెడ్డి బుచ్చన్నయాదవ్, కోమురయ్య, మల్లయ్య, మల్లేశంలు వినతిపత్రం అందజేశారు. ప్రమాద వశాత్తు చనిపోయిన గొర్రెకాపరికి రూ. 6 లక్షల ఎక్స్‌గ్రేషియా, షెడ్ల నిర్మాణానికి, నీటి తొట్లకు సబ్సిడీతో రుణాలు ఇవ్వాలని తెలిపారు.

విఘ్నేశ్వరుని సన్నిధిలో యక్షగానం



యక్షగానాన్ని ప్రదర్శిస్తున్న కళాకారులు

కరీంనగర్ కల్చరల్: వినాయక నవరాత్రుల్లో భాగంగా రాంనగర్ రమాసహిత సత్యనారాయణస్వామి, అభయాంజనేయ స్వామి ఆలయం ముందు ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర మండపంలో సోమవారం 108రకాల పదార్థాలతో నైవేద్యం సమర్పించారు. కళావేదికపై గజవెల్లి వెంకట నర్సయ్య బృందంచే శివపార్వతుల తనయుడు యక్షగాన ప్రదర్శన ఎంతగానో అలరించింది. డివిజన్ వాసులు ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. అనంతరం కళాకారులను ఆలయ కమిటీ వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చల్ల స్వరూపారాణి హరిశంకర్, ఆలయ కమిటీ బాధ్యులు కిరణ్ కుమార్, లక్ష్మయ్య, హరికృష్ణ, రాజగోపాల్‌రావు, మురళీగౌడ్, శంకర్, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా విజయ్ నరేష్



టవర్‌సర్కిల్: ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మామిడిపెల్లి విజయ్ నరేశ్ ఎన్నికైనారు. సోమవారం ఈ మేరకు ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముల్కల మల్లేశం ఉత్తర్వులు జారీ చేశారు.

బీసీ గర్జన ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

సుభాష్‌నగర్: ఉమ్మడి జిల్లాలో 1988 నుంచి నేటి వరకు నిర్వహించిన బీసీఉద్యమాలతో రూపొందించిన బీసీ గర్జన ప్రత్యేక సంచికను సెప్టెంబర్ 25న ఆవిష్కరించనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సింహరాజు కోదండరాం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేశిపెద్ది శ్రీధర్‌రాజు తెలిపారు. సోమవారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నేటివరకు నిర్వహించిన ఉద్యమాలు, సాధించిన విజయాలతో పాటు అందులో పాల్గొన్నవారి వివరాలతో సంచిక రూపొందించినట్లు తెలిపారు. అంతేకాకుండా బీసీ ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయులు, మేధావులు, మాజీ ప్రజాప్రతినిధుల అభిప్రాయలను కూడా సంచికలో పొందుపర్చినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తంగల్లపెల్లి రాజ్‌కుమార్, కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి వేముల విష్ణుమూర్తి, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు రణధీర్‌సింగ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగోజు శ్రీనివాస్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జక్కని సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

గో రక్ష కోసం
పోస్టు కార్డులపై సంతకాల సేకరణ



పోస్టుకార్డ్‌లను చూపుతున్న నాయకులు

టవర్‌సర్కిల్: గో రక్ష పోరాటంలో భాగంగా సోమవా రం శివసేన ఆధ్వర్యంలో నగరంలోని బస్టాండ్ వద్ద పోస్టుకార్డులపై సంతకాల సేకరణ చేపట్టారు. సంతకాలు సేకరించి ప్రధాని మోడీకి పంపారు.ఈసందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు వేణుప్రసాద్ మాట్లాడుతూ గోరక్ష పోరాటంలో భాగంగా రెండవ కార్యక్రమం చేపట్టామన్నారు. దాదాపు 200 మంది గోవులను కాపాడాటానికి కేంద్రం గో వధ నిషేధ చట్టంను అమలు చేయాలని పోస్టుకార్డ్‌లపై రాశామన్నారు. ఈ కార్యక్రమంలో జి సత్యనారాయణ, సాయికిరణ్, ప్రవీణ్, ఉదయ్, నర్సింగ్, క్రాంతి, గోవింద్, శివ గణేశ్ పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

సీపీ వీబీ కమలాసన్ రెడ్డి

కరీంనగర్ క్రైం : కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్ రెడ్డి తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలుఅమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీల అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని, ఇతరులను గాయపరిచేవిధంగా ఉండే వస్తువులు, మరణాయుధాలను ధరించి సంచరించకూడదని తెలిపారు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో ప్రజలను సమీకరించకూడదని, మ్యూజిక్‌లు, పాటలు, ప్రసంగాలు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులుసెప్టెంబర్ 26వరకు వర్తిస్తాయని తెలిపారు.



బస్టాండ్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న ఒకటవ ఠాణా ఎస్ఐ శ్రీనివాసరావు

బస్టాండ్‌లో పోలీసుల తనిఖీలు

కరీంనగర్ బస్టాండ్‌లో సోమవారం రాత్రి కరీంనగర్ ఒకటవ ఠాణా పోలీసులు తనిఖీలు నిర్వ హించారు. సిఐ తుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎస్ఐ. సిబ్బంది అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. బస్టాండ్ ప్లాట్‌ఫాంల వద్ద వేచిఉన్న ప్రయాణీకులతో పాటు బస్సులలో ప్రయాణిస్తున్న వారి బ్యాగ్‌లను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలను సేకరించారు. గుర్తింపుకార్డులు లేనివారిని, అనుమానాస్పదంగా రనిపించిన పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ అనంతరం వదిలిపెట్టారు.

ఇన్సూరెన్స్ కంపెనీకి జిల్లా ఫోరం అక్షింతలు

కరీంనగర్ లీగల్: పాలసీదారుడు చనిపోతే ఇవ్వాల్సిన డబ్బులు కుటుంబీకులకు ఇవ్వడానికి నిరాకరించిన ఇన్సూరెన్స్ కంపెనీకి జిల్లా ఫోరం అక్షింతలు వేసింది. సదరు పాలసీ మేరకు పాలసీదారుని కుటుంబీకులకు 5 లక్షల పాలసీ డబ్బులతోపాటు 9 శాతం వడ్డీతో ఖర్చులు 5 వేలు చెల్లించాలని జిల్లా వినియోగదారుల ఫోరం అధ్యక్షురాలు స్వరూపా రాణి ఆదేశాలు జారీచేశారు. రాంనగర్‌కు చెందిన విజయ్ కుమార్ తన నివాసానికి మరమ్మతులు చేయడానికి వరంగల్ జిల్లా హన్మకొండలోని ఐసీఐసీఐ బ్యాంకులో లోను కోసం దరఖాస్తు చేసుకున్నాడు. ఆ మేరకు సదరు బ్యాంకు మేనేజర్ లోను ఇవ్వడా నికి అంగీకరించి విజయ్‌కుమార్‌ను 5 లక్షలకుగాను ఐసీఐసీఐ లాంబార్డ్ ఇన్సూరెన్స్ కంపెనీలో ఇన్సూరెన్స్ పాలసీ చేయడానికి ఒప్పించాడు. పాలసీ తీసుకున్న విజయ్‌కుమార్ 2011 మార్చి 12న హార్ట్ ప్రాబ్లంతో చనిపోయాడు. పాలసీ నార్మ్ మేరకు విజయ్‌కుమార్ కుటుంబీకులు ఇన్సూరెన్స్ కంపెనీకి దరఖాస్తు చేసుకున్నారు. ఇన్స్యూరెన్స్ కంపెనీ విజయ్‌కుమార్ మృతికి పాలసీ వర్తించదని పాలసీ డబ్బులు ఇవ్వడానికి నిరాకరించారు. ఈవిషయమై విజయ్‌కుమార్ భార్య విప్పనపల్లి అంజలీదేవి జిల్లా వినియోగదారుల ఫోరంనుఆశ్రయించింది.ఆమేర కు ఇరువర్గాల వాదనలు పరిశీలించిన ఫోరం అధ్య క్షులు స్వరూపరాణి పాలసీ క్లెయిమ్‌కు సంబంధిం చిన 5 లక్షలకు 9 శాతం వడ్డీ తో పాటు ఖర్చుల కింద 5 వేలు ఇన్స్యూరెన్స్ కంపెనీ సదరు మృతుని కుటుంబీకులకు చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారు.

విద్యుత్ అమరవీరులకు జోహార్లు

టవర్‌సర్కిల్: పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని 2000 సంవత్సరంలో తెదేపా ప్రభుత్వంపై తొమ్మిది వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీలు ఆగస్టు28న ఆందోళనకు దిగడంలో పోలీసులు కాల్పులు జరుపడంతో ముగ్గురు చనిపోగా వందలాది మందికి గాయాలు కావడం జరిగిందని, ఆపోరాటంలో ఆసువులు బాసిన అమరవీరులకు జోహార్లు అని సీపీఐ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం నగరంలోని బద్దం ఎల్లారెడ్డిభవన్‌లో బషీర్‌భాగ్ అమరవీరుల వర్ధంతిని పురస్కరించుకోని ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపానికి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులు ఆర్పించారు. కార్యక్రమంలో రాష్ట్రకౌన్సిల్ సభ్యులు పోనగంటి కేదారి, నాయకులు కర్రె బిక్షపతి, పైడిపల్లి రాజు, టేకుమల్ల సమ్మయ్య,సంతోష్‌చారి,మణికంఠరెడ్డి, కొత్తూరి వెంకట్రాజం, కె చంద్రయ్య, కిరణ్, పాల్గొన్నారు.



నివాళులు ఆర్పిస్తున్న సీపీఐ నాయకులు

ప్రజా సమస్యలపై పోరాడాలి...

- సీపీఎం జిల్లా కార్యదర్శి జి ముకుందరెడ్డి

ప్రజావ్యతిరేక విధానాలపై విద్యుత్ పోరట అమరుల స్ఫూర్తితో పోరాటాలు కొనసాగించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గీట్ల ముకుందరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక కోతిరాంపూర్‌లోని సీపీఎం జిల్లా కార్యాలయంలో విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభ ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర నాయకులు గవ్వ వంశీధర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ముకుందరెడ్డి మాట్లాడుతూ నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెంచిన విద్యుత్ ఉద్యమాన్ని అణచాలని అతికిరాత కంగా పోలీసుకాల్పులు జరిపి రామకృష్ణ, బాలస్వా మి, విష్ణువర్ధన్ రెడ్డిలను చంపారని, ఆ పోరాటం మూలంగా 10 సంవత్సరాలు విద్యుత్ చార్జీలు పెంచ లేదని అన్నారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు గుడికందుల సత్యం, ఇ రమేశ్, సురేశ్, పాల్గొన్నారు.

తేలికపాటి వర్షానికే ఇళ్లలోకి చేరిన వరద నీరు

- పొంగిపొర్లిన డ్రైనేజీలు
- సహాయక చర్యల్లో కార్పొరేటర్ 'వైద్యుల'

కరీంనగర్ టౌన్: నగరంలో సోమవారం సాయంత్రం కురిసిన తేలికపాటి వర్షానికే కొన్ని ప్రాంతాల్లోని డ్రైనేజీలు పొంగిపొర్లాయి. దీనితో లోతట్టు ప్రాంతాలతోపాటు ప్రధాన మురుగునీటి కాలువలను ఆనుకొని ఉన్న ఇళ్ళలోకి వరద నీరు వచ్చి చేరింది. రోడ్డు విస్తరణ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా సివిల్ హాస్పిటల్ నుంచి మంచిర్యాలకు వెళ్ళే మార్గంలో సుభాష్‌నగర్, అంబేద్కర్‌నగర్ ప్రాంతంలో నిర్మించిన డ్రైనేజీ పూర్తిగా సిల్ట్, ఇతర చెత్తాచెదారంతో నిండిపోవడంతో వర్షపు నీరు ఇళ్ళలోకి వచ్చి చేరింది. విషయం తెలుసుకున్న మూడో డివిజన్ కార్పొ రేటర్ వైద్యుల శ్రీదేవి అంజన్‌కుమార్ ముంపు ప్రాంతాలకు వెళ్ళి సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

చెట్టును నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి

సుభాష్‌నగర్: మండలంలోని బొమ్మకల్ గ్రామంలోని ప్రభుత్వ భూమిలో గల సుమారు 70 సంవత్సరాల క్రితం నాటిన చింతచెట్టును నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన దొమ్మాటి బాబు కోరారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో డీఆర్‌వోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పంచాయతీ పరిధిలోని మల్లయ్య చెరువు గట్టున గల చింత చెట్టును కొందరు వ్యక్తులు నరికి వేశారని ఆరోపించారు. అంతే కాకుండా చెరువు కట్టకు తూర్పున మత్తడి భాగంలోగల ప్రభుత్వ భూమిని ఆక్రమించడమే కాకుండా అందులో నిర్మాణాలు సైతం చేపట్టారని ఆరోపించారు

డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభం

టవర్ సర్కిల్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 2017-18 విద్యాసంవత్సరానికిగాను ఓపెన్‌డిగ్రీలో మొదటి సంవత్సరంలో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి శ్రీలక్ష్మి, కో-ఆర్డినేటర్ గుండా శంకర్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత పరీక్ష రాసి పాసైన విద్యార్థులు, ఇంటర్మీడియట్, డిప్లొమా,ఐటీఐ విద్యార్థులు సెప్టెంబర్ 7వ తేదీలోగా టీఎస్ ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేపించి రశీదు పొందాలని పేర్కొన్నారు.

30న వాహనాల వేలం

కరీంనగర్ అర్బన్ : కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు ఈనెల 30న ఉదయం 11 గంటలకు వేలం నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ సీఐ ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాటలో 8 స్కూటర్స్, ఒక ఎల్‌ఎంఎల్ వెస్పా, ఒక ఆటో, ఒక టీవీఎస్ స్పోర్ట్స్, రెండు టీవీఎస్ స్టార్‌సిటీ, ఒక హీరో హోరండా ప్యాషన్ ప్లస్, ఒక బజాజ్ డిస్కవరీ, ఒక హీరో హోండా ప్యాషన్ ప్రొ, ఒక టీవీఎస్ చాంప్ వాహనాలు ఉన్నట్లు పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్నవారు 50 శాతం ధరావత్ చెల్లించాలని తెలిపారు. వివరాలకు కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ సీఐ 944090 2690 లో సంప్రదించాలని కోరారు.

3న జిల్లా అండర్-9 చదరంగ క్రీడాకారుల ఎంపిక

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లా చదరంగ సమాఖ్య ఆధ్వర్యంలో అండర్-9 జిల్లా చదరంగ క్రీడాకారుల ఎంపిక పోటీలను సెప్టెంబర్ 3వ తేదీన నిర్వహించనున్నారు. జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో పోటీలను స్విస్ లీగ్ పద్ధతిలో నిర్వహించనున్నామని జిల్లా చదరంగ సమాఖ్య అధ్యక్షుడు మోసం అంజయ్య తెలిపారు.

విలేకరుల ఫోన్ నంబర్లు

హుజూరాబాద్	94404 88640	జమ్మికుంట రూరల్	96768 63889
హుజూరాబాద్ టౌన్	99124 51900	ఇల్లందకుంట	98499 59080
హుజూరాబాద్ రూరల్	85006 02560	శంకరపట్నం	98665 69102
సైదాపూర్	98663 87053	వీణవంక	99487 92768
జమ్మికుంట	99854 78689		

సీసీ రోడ్డు వేయాలని గ్రామస్థుల ఆందోళన

సైదాపూర్: మండలంలోని వెన్నెంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని లస్మన్నపల్లె గ్రామంలో సీసీ రోడ్లు నిర్మించాలని కోరుతూ సోమవారం గ్రామస్థులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు, మహిళలు రోడ్డుపై చేరుకొని బురదమయంగా ఉన్న రోడ్లపై నాట్లు వేసి నిరసన తెలిపారు. అనంతరం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం చౌరస్తా వద్ద గ్రామపంచాయతీ ఎదుట కూర్చుని సీసీ రోడ్డు నిర్మించాలని నినాదాలు చేశారు. గ్రామంలో మట్టి రోడ్లు వర్షం పడితే చాలు గుంతల్లో నీళ్లు నిలిచి బురదమయంగా మారుతున్నాయన్నారు. గ్రామంలోకి వెళ్లాలంటే వాహనదారులు నానా ఇబ్బందికరంగా ఉందన్నారు. అడుగు తీసి అడుగు వేస్తే జారి పడే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి లస్మన్నపల్లె గ్రామానికి, గ్రామంలో సీసీ రోడ్లు నిర్మించాలని వారు కోరారు. కార్యక్రమంలో గ్రామయువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.


రోడ్డుపై నాట్లు వేస్తున్న మహిళలు, యువకులు

సద్దుల బతుకమ్మకు నిధుల కేటాయింపు

● పాలకవర్గం తీర్మానం


సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ విజయ్‌కుమార్

హుజూరాబాద్ టౌన్: సద్దుల బతుకమ్మ, విజయదశమి వేడుకలకు రూ. 7లక్షలు కేటాయించినట్లు నగరపంచాయతీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్ తెలిపారు. సోమవారం నగరపంచాయతీ పాలకవర్గం సమావేశం విజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. సమావేశం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సెప్టెంబర్ 3న జరిగే వినాయక నిమజ్జనం కోసం రూ. 4లక్షలు, బక్రీద్‌కు రూ. 80వేలు కేటాయించామని తెలిపారు. అలాగే పలు అభివృద్ధి పనులకు టెండర్ల ద్వారా పనులు చేపట్టనున్నామన్నారు. రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా కంపౌండ్‌వాల్, ఇల్లు కోల్పోయిన 89కుటుంబాలకు రూ. 5వేల చొప్పున రూ. 4లక్షల45వేల నిధులు నగరపంచాయతీ సాధారణ నిధుల నుంచి కేటాయించుటకు కౌన్సిల్‌లో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ నెల 30న హిందూ శ్మశాన వాటిక ప్రారంభోత్సవం సందర్భంగా టీఆర్ఎస్ నాయకులు గందె శ్రీనివాస్ తన తల్లి వరలక్ష్మి పేరు మీద ట్రాలీ ఆటోను బహూకరిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ వెల్దండి సమ్మయ్య, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ, పీజీ కోర్సులకు దరఖాస్తుల స్వీకరణ

హుజూరాబాద్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ, పీజీ కోర్సులలో ప్రవేశం పొందాలనుకునే ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు అధ్యాయన కేంద్ర సమన్వయ అధికారి ఎం మల్లేశం సోమవారం తెలిపారు. ఛాయిస్ క్రెడిట్ సిస్టం(సీబీసీఎస్)ద్వారా 2017-18సంవత్సరానికి 3సంవత్సరాల బీఏ, బీకాం, బీఎస్సీ ప్రోగ్రాంలలో ప్రవేశానికి సెప్టెంబర్ 8వ తేది వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఇంటర్, ఐటీఐ, పాలిటెక్నిక్ లాంటి విద్యార్హతలు కలిగియున్నవారు. ప్రవేశపరీక్ష ఉత్తీర్ణులు అయినవారు ప్రవేశం పొందటానికి అర్హులని తెలిపారు. యూజీ కోర్సులకు 050, హుజూరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను, పిజీ కోర్సులకు ఎస్సాస్సాఆర్ డిగ్రీ, పీజీ కళాశాల కరీంనగర్‌ను అధ్యాయన కేంద్రంగా సెలెక్ట్ చేసుకోవాలని సూచించారు. డిగ్రీలు లేని ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులకు దూరవిద్య విధానం అనుకూలంగా ఉంటుందని వారు తెలిపారు..

ప్రమాదవశాత్తు బావిలో పడి వృద్ధుడి మృతి

వీణవంక: మండలంలోని ఎల్బాక గ్రామానికి చెందిన నల్లా ఆగమారెడ్డి (73)ప్రమాదశాత్తు బావిలో పడి మృతి చెందాడు. గ్రామస్థుల కథనం ప్రకారం ఆగమారెడ్డి వ్యవసాయ పనుల నిమిత్తం బావి వద్దకు వెళ్లగా ప్రమాదవశాత్తు కాలు జారి బావిలో పడి మృతి చెందాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేత

జమ్మికుంట: కార్మిక సంఘాల జేఏసీ పిలుపు మేరకు 29,30 తేదిల్లో సమ్మె చేపడుతున్నట్లు నగరపంచాయతీ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వారు సోమవారం కమిషనర్ పిల్లి శివయ్యకు సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ చాలి చాలని జీతాలతో తాము పని చేస్తున్నామని, కుటుంబ పోషణ కూడా భారం అవుతుందని తెలిపారు. జివో నెంబర్ 14ను అ మలు చేసి కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రత్నాకర్, ప్రవీణ్‌రెడ్డి, సదాశివరెడ్డి, మొగిలి, మోహన్, రాజేందర్, సంజీవ్, సంపత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రూ.5300లు పలికిన పత్తి ధర

జమ్మికుంట రూరల్: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర రూ.5300లు పలికింది. సోమవారం స్థానిక మార్కెట్‌కు విడిపత్తి 558క్వింటాళ్లు, 41క్వింటాళ్లు గోనె సంచుల్లో రైతులు విక్రయానికి తీసుకువచ్చారు. గరిష్ట ధర రూ.5300, సగటు ధర రూ.5200, నికర ధర రూ.4500లు చెల్లించి ప్రైవేట్ ట్రేడర్స్ పత్తి కొనుగోళ్లు చేపట్టారు.

విద్యార్థులకు టీకాలు

జమ్మికుంట రూరల్: మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సోమవారం మిజిల్స్, రుబెల్లా నివారణ టీకాలు వేశారు. కార్యక్రమానికి ముఖ్యతిథిగా హజరైన జెట్పీటీసీ అరుకాల వీరేశలింగం, కాంగ్రేస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దేశిని కోటి, సర్పంచ్ పాతకాల రవికుమార్‌లు మాట్లాడుతూ 5-15 సంవత్సరాల మధ్య పిల్లలకు ఈ టీకాలు వేసినట్లు అయితే మీజిల్స్, రుబెల్లా, మెదడు వాపు, నిమోనియా, గుండెజబ్బు, తట్టు వ్యాధుల బారిన పడకుండా ఉంటారని తెలిపారు. టీకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యురాలు అనితారెడ్డి, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

జమ్మికుంట రూరల్: తెలంగాణ రజక సంక్షేమ సంఘం కోరపల్లి గ్రామ నూతన కమిటీ ఎన్నికలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దబ్బెట రవీందర్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. అధ్యక్షుడిగా కల్లెపల్లి మురళీ, ఉపాధ్యక్షుడిగా కల్లెపల్లి జంపయ్య, ప్రధానకార్యదర్శిగా కల్లెపల్లి రాజయ్య, కార్యదర్శిగా నర్సయ్య, కోశాధికారిగా కల్లెపల్లి కాంతయ్య ఎన్నికయ్యారు. తమ నియామకానికి కృషి చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామీణ కళాకారులకు సన్మానం

వీణవంక: మండలంలోని చల్లూరు గ్రామంలోని వేంకటేశ్వర గార్డెన్‌లో జిల్లా సాంస్కృతిక సంస్థల కళాకారుల సంఘం ఆధ్వర్యంలో కళ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రామీణ కళాకారుల సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో జానపద కళలు శ్రామైక సౌందర్యానికి నిదర్శమని అన్ని కళలు పల్లెల్లో ఆవిర్భావించడానికి సాంస్కృతిక జిల్లా కళాకారుల సంఘం ఉపయోగపడుతుందని జిల్లా సమాచార ఉపసంచాలకులు వెంకటేశ్వరావు అన్నారు. దాదాపుగా 30మందికి కళాకారులను సన్మానించి వారికి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో కళకారుల నియోజకవర్గ అధ్యక్షుడు తాండ్ర శంకర్, ఎంపీపీ కర్ర జయ, అధ్యక్షులు శర్మ, దేవేందర్, నాగేంద్రశర్మ, స్వరూప, రాధిక, శంకర్, రవి, లాల్ మహ్మద్, రాజయ్య శేషాద్రి పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

జమ్మికుంట: పట్టణ పరిధిలోని 14వ వార్డులో నిబంధనలకు విరుద్దంగా ఫంక్షన్‌హాల్ నిర్మాణం చేపడుతుండడం వల్ల తాము ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందంటూ వార్డు ప్రజలు సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కాలనీ మధ్యలో ఫంక్షన్ హాల్ నిర్మించడం వల్ల పొల్యూషన్, సౌండ్ సిస్టం, 20ఫీట్ల దారి లేనందున చర్యలు తీసుకోవాలని తెలిపారు.

క్రీడాకారుల ఎంపికకు ఎస్‌జీఎఫ్ క్రీడలు ప్రారంభం


మాటాలడుతున్న ఎంఈవో వెంకట్ నర్శింహారెడ్డి

సైదాపూర్: జిల్లా స్థాయి క్రీడల్లో ఆడేందుకు క్రీడాకారులను ఎంపిక చేసేందుకు మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడలు సోమ, మంగళవారాలు జరుగనున్నాయి. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్న ఎస్‌జీఎఫ్ క్రీడలను ఎంఈవో కేతిరి వెంకటనర్సింహరెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మునిగంటి స్వామి, వెన్కెపెల్లి సర్పంచ్ దొంత సుధాకర్, సైదాపూర్ ఇంఛార్జ్ సర్పంచ్ నర్సింహచారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో వెంకటనర్సింహరెడ్డి మాట్లాడుతూ సోమ, మంగళవారాలు ఈ ఎంపిక పోటీలు జరుగనున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో ఎంపకైన విద్యార్థులు జిల్లా స్థాయిలో ఆడతారని ఆయన తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. విద్యార్థులు ఈ క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయికి ఎంపిక కావాలన్నారు. సైదాపూర్ మండలం నుంచి అత్యధికంగా క్రీడాకారులు ఎంపికై వారు జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ విద్రోహ దినం ధర్నాను విజయవంతం చేయాలి

హుజూరాబాద్ టౌన్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న జిల్లా కేంద్రాలలో తలపెట్టిన పెన్షన్ విద్రోహ దినం ధర్నాను విజయవంతం చేయాలని డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఏ శ్రీనివాస్‌రెడ్డి కోరారు. సోమవారం పెన్షన్ విద్రోహ దినం పోస్టర్‌ను స్థానిక జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి హుజూరాబాద్ జోన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పును అనుసరించే పెన్షన్ బిక్ష కాదు, ఉద్యోగి హక్కు అని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ జోన్ కన్వీనర్ చందుపట్ల జనార్థన్, నాయకులు క్యాస చక్రధర్, ఆంజనేయులు, చిరంజీవి, శ్రీనివాస్, మల్లేశం, రాజయ్య, శ్రీనివాస్, నిరంజన్‌రెడ్డి, శంకర్‌నాయక్, వెంకట్, కోటేశ్వర్, కృష్ణమూర్తి, ముస్తక్, సమ్మిరెడ్డి పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

రూర్బన్ పథకం కింద జమ్మికుంట ఉమ్మడి మండలం


సమావేశంలో మాట్లాడుతున్న ఏపీడీ

జమ్మికుంట రూరల్: రూర్బన్ పథకం కింద జమ్మికుంట ఉమ్మడి మండలాన్ని కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసినట్లు ఉపాధి హామీ పథకం ఏపీడీ రాంరెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులకు రుర్బన్ పథకంపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి హాజరైన ఏపీడీ రాంరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత జమ్మికుంట, ఇల్లందకుంట మండలాలు రూర్బన్ పథకం కిందకు వస్తాయని తెలిపారు.

గ్రామాల్లో సమగ్ర సర్వే చేపట్టి ప్రజల జీవన స్థితిగతులను సేకరించి ప్రభుత్వానికి అందజేయాల్సి ఉంటుందన్నారు. ఉమ్మడి మండలాభివృద్ధి కోసం కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు మంజూరవుతాయని తెలిపారు. రుర్బన్ పథకంపై ప్రజాప్రతినిధులకు పూర్తి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగారపు లత, జెట్పీటీసీ అరుకాల విరేశలింగం పాల్గొన్నారు.

చేపల పెంపకానికి గ్రామ చెరువును కేటాయించాలి

కరీంనగర్ రూరల్: మండలంలోని మొగ్దుంపూర్ శివారు ప్రాంతంలో ఉన్నగ్రామ చెరువుకుంటను గ్రామంలోని మత్స్యకారులకు కేటాయించాలని సోమవారం సర్పంచ్ తాళ్లపల్లి లక్ష్మిశ్రీనివాస్‌గౌడ్‌కు మత్స్యకారుల సం ఘం సభ్యులు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మత్స్యకారుల సంఘం సభ్యులు, గ్రామస్థులు మాట్లాడుతూ చెరువులో చేపల పెంపకాన్ని చేస్తూ జీవనోపాధి పొందుతున్నామని ఆచెరువునుగ్రామ మత్స్యకారులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. చంద్రయ్య, శంకరయ్య, సంపత్, రాజయ్య,తిరుపతి, సతీష్, ముత్యంబాబు, పాల్గొన్నారు.

నగరంలో అభివృద్ధి శూన్యం

● తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు తీట్ల ఈశ్వరి



సమావేశంలో మాట్లాడుతున్న
తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు తీట్ల ఈశ్వరి

కరీంనగర్ టౌన్: నగర పాలక సంస్థ స్మార్ట్ సిటీ కోసం వందల కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పడం తప్పితే చేసింది మాత్రం శూన్యమని తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు తీట్ల ఈశ్వరి ఆరోపించారు. సోమవారం టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అభివృద్ధిపై ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అన్నారు. అభివృద్ధి ముసుగులో టీఆర్ఎస్ నాయకులు కమీషన్లు దండుకుంటున్నారని ఆరోపించారు. వర్షాకాలమొస్తే నగరంలోని రోడ్లు, డ్రైనేజీల పరిస్థితి అధ్వాన్నంగా మారాయని, ఎక్కడ చూసినా చెరువులను తలపించేవిధంగా రోడ్లపై గుంతలుపడి పాదచారులు, వాహన చోదకులు ఇబ్బందులకు గురవుతూ ప్రమాదాల బారిన పడుతున్నా పట్టించుకునేవారు కరువయ్యారని అన్నారు. అయినప్పటికీ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు చేపట్టకుండా చోద్యం చూస్తున్నారని ఆమె విమర్శించారు. నగర పాలక సంస్థ అభివృద్ధిపైగాని, స్మార్ట్ సిటీ దిశగా ఎలాంటి చొరవ తీసుకోకపోవడం శోచయ మన్నారు. ఈసమావేశంలో టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు పుట్టనరేందర్, ఆడెపు కమలాకర్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామెర సత్యం, తెలుగు యువ త జిల్లా నాయకుడు నందాల శివ, నగర అధ్య క్షుడు శ్రీనివాస్, నాయకులు మిట్టపల్లి శ్రీనివాస్, మహ్మద్ వాజిద్‌ఖాన్, ఉల్లెందుల నర్సయ్య, రాయమల్లు, పాల్గొన్నారు.



స్వీట్లు పంచుతున్న టీడీపీ నాయకులు

నంద్యాల విజయంపై సంబరాలు

గణేశ్‌నగర్: నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి గెలుపుపై నగర టీడీపీ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ చౌక్‌లో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నగర టీడీపీ అధ్యక్షుడు కళ్యాడపు ఆగయ్య మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలవడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులురాజేశం, ఎస్ కే సలీం, శివరామకృష్ణ, నూజెట్టి వాణి, శ్రీనివాస్, ఎర్రబెల్లి రవీందర్, వంచ శ్రీనివాస్‌రెడ్డి,శ్రీనివాస్,తీట్లఈశ్వరి,శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

సిద్ధార్థ స్కూల్‌లో ఎన్నికలు

కరీంనగర్ కల్చరల్: స్థానిక బొమ్మకల్ రోడ్‌లోని కృష్ణానగర్ సిద్ధార్థ స్కూల్‌లో సోమవారం పాఠశాల ఎన్నికలను నిర్వహించారు. విద్యార్థులు బారులుతీరి ఓటు హక్కు ద్వారా వివిధ విభాగాలకు ప్రతినిధులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో యాజమాన్యం గంజి స్వరాజ్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నియామకం



అతీఫ్ ఉద్దీన్

కరీంనగర్ అర్బన్ : నగర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా ఖాజా అతీఫ్ ఉద్దీన్‌ను నియమిస్తూ నగర అధ్యక్షులు కర్ర రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన వారికి ఖాజా అతీఫ్ ఉద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు.

'ప్రజాభిప్రాయసేకరణ డ్రామా అనడం అజ్ఞానానికి నిదర్శనం'

కరీంనగర్ టౌన్: కాళేశ్వరం ప్రాజెక్టుపై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ డ్రామా అని పేర్కొనడం మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అజ్ఞానానికి నిదర్శనమని టీఆర్ఎస్ నాయకుడు, సీనియర్ కార్పొరేటర్ వై.సునీల్‌రావు ఒక ప్రకటనలో ఖండించారు. ప్రతి జిల్లాల్లో వేలాది మంది రైతులు పాల్గొని ప్రాజెక్టులకు ఆమోదం తెలిపితే దిక్కుతోచని స్థితిలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతుందనే భయంతో పొన్నం ప్రభాకర్ ఆందోళనతో మాట్లాడుతున్నారని అన్నారు.

రంగస్థల కళాకారుల అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

కరీంనగర్ కల్చరల్: తెలంగాణ రంగస్థల సాంస్కృతిక కళాకారుల అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక సోమవారం కరీంనగర్‌లో రాష్ట్ర అధ్యక్షుడు మండ రమేశ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షునిగా వంగ సుధాకర్, ఉపాధ్యక్షులుగా కె రాజిరెడ్డి, ఎండీ సత్తార్, ప్రధాన కార్యదర్శిగా అలివేలి సమ్మిరెడ్డి, సహాయ కార్యదర్శులుగా పర్శరాములు, రామచంద్రారెడ్డి, కోశాధికారిగా బోళ్ల కొమురయ్య ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా రాజిరెడ్డి, బ్రహ్మయ్య, సురేందర్, అన్నపూర్ణ, భిక్షపతి, కమిటీ సభ్యులుగా విజయ, రాములు, శంకర్, తిరుపతిరెడ్డి, రాజిరెడ్డి, శంకరయ్య, సమత, రాజకొమురయ్య, రాజయ్య, తిరుపతి ఎన్నికయ్యారు.

సమస్యలు పరిష్కరించాలని టీచర్ల ధర్నా

సుభాష్‌నగర్: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం కస్తూర్బాగాంధీ బాలికవిద్యాలయాల (కేజీబీవీ) టీచర్లు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వేతనాలు పెంచడంతోపాటు ఇతర సమస్యలు పరిష్కరించాలని సంవత్సరకాలంగా అనేక పోరాటాలు చేపట్టామని తెలిపారు. అయినప్పటికి ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించడం లేదన్నారు.తమ ఉద్యోగాలు పర్మినెంట్ కావనే నెపంతో ప్రతి సంవత్సరం ఉద్యోగాల రెన్యూవల్ కొరకు పరీక్షలు, ఉత్తీర్ణత పేరుతో వేధిస్తున్నారని ఆరోపించారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ ధర్నాలో యూటీఎఫ్ రాష్ర్ట కార్యదర్శి జి అశోక్, జిల్లా అధ్యక్షుడు కె కుమారస్వామి, కార్యదర్శులు బి శ్రీనివాస్, కె నర్సయ్య, ఎ శ్రీనివాసచారి, బి వసంత, పద్మావతి, హైమవతి, కె రజిత, తదితరులు పాల్గొన్నారు.

వింధ్యావాలీ విద్యార్థులను అభినందించిన కలెక్టర్



విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్

కరీంనగర్ స్పోర్ట్స్: మెహర్‌నగర్‌లోని వింధ్యావాలీ ఉన్నత పాఠశాలలో మిషన్ ఎథికల్ ఇండియావారు విద్యార్థి దశనుంచే నైతిక విలువలకు పట్టం కట్టాలనే నేపథ్యంతో 1 నుండి 9వ తరగతి విద్యార్థులకు నీతి కథల పోటీలను నిర్వహించారు. పోటీల్లో పాఠశాల తరపున విద్యార్థులు టిషారోన్(9వ), ఎస్ శ్రీహిత (3వ) ప్రథమ, ఎస్ శ్రీవైభవ్(7వ), డి శ్రీలిఖిత(2వ) ద్వితీయ, కె సాయిశరణ్య(7వ) తృతీయ స్థానాలను కైవసం చేసుకొని ప్రశంసా పత్రాలను జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ చేతుల మీదుగా వారు స్వీకరించారు. గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. పాఠశాల యాజమాన్యం కరస్పాండెంట్ రామవచం లక్ష్మీప్రకాశరావు, ప్రధానోపాధ్యాయులు జాయిస్ ఆనంద్, విద్యార్థులను అభినందించారు.

మట్టి కుప్పలు, చెత్తాచెదారాన్ని తొలగించిన బల్దియా



మట్టి కుప్పలను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన

కరీంనగర్ టౌన్: నగరంలోని ప్రధాన రహదారుల్లో మట్టి కుప్పలు, కంకర పోసి ఎక్కడికక్కడ వదిలివేశారని, చెత్తపై చిత్తుశుద్ధి కరువు అంటూ ఆంధ్రజ్యోతిలో రెండురోజులుగా వరుసగా వచ్చిన కథనాలకు బల్దియా అధికారులు స్పందించారు. ప్రధాన రహదారుల్లో డివైడర్ల పక్కన ఉన్న మట్టి కుప్పలు, కంకర దిబ్బలను సోమవారం తొలగించారు. అలాగే సర్కస్ గ్రౌండ్, జ్యోతినగర్, డాక్టర్స్ స్ట్రీట్‌తోపాటు పలు ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తచెదారాన్ని తొలగించారు.

● ఆదివారం కూడా పారిశుధ్య పనులు నిర్వహిస్తాం : కమిషనర్

ఆదివారం పారిశుధ్య కార్మికులకు సెలవు ఇవ్వడంతో చాలా చోట్ల చెత్తాచెదారం పేరుకుపోతుంది. ఇకపై ఆదివారం కార్మికులందరికి సెలవు ఇవ్వకుండా పారిశుధ్య పనులను ఆదివారం కూడా చేపడతామని, ఆదివారం పనిచేసే కార్మికులకు వేరొక రోజు సెలవు ఇస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ కె.శశాంక తెలిపారు. ఆదివారం కార్మికులు పనిచేయక పోవడంతో చాలా చోట్ల చెత్త పేరుకుపోవడంతో సోమవారం వాటిని తొలగించడం జరిగిందని అన్నారు.

కోర్టు ఎదుట వినాయకునికి న్యాయవాదుల పూజలు



వినాయకునికి పూజలు చేస్తున్న న్యాయవాదులు

కరీంనగర్ కల్చరల్: జిల్లా కోర్టు ఎదుట తొలిసారి న్యాయవాదుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపంలో సోమవారం న్యాయవాదులు విశేష పూజలు చేశారు.ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాస సత్యనారాయణరావు, రఘునందన్‌రావు, మాజీ అధ్యక్షులు గోపు మధుసూదన్ రెడ్డి, కొరివి వేణుగోపాల్, న్యాయవాదులు బేతి మహేందర్ రెడ్డి, నాగుల సతీశ్, సంపత్, శ్రీనివాస్, రఘువీర్, శ్రీధర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్‌లో లంబోధరుడికి లింగార్చన పూజలు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న నరేందర్‌రెడ్డి

కొత్తపల్లి: మండలంలోని కొత్తపల్లిలో గల అల్ఫోర్స్ ఈటెక్నో పాఠశాలలో, జూనియర్ కళాశాలలో లింగార్చన, 108 రకాల ప్రసాదాల సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అల్ఫోర్స్ పాఠశాలల ఛైర్మన్ నరేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వ హించారు.ఉపాధ్యాయులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

హాస్టల్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

సుభాష్‌నగర్: మోడల్‌స్కూల్ హాస్టళ్లలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని మోడల్ స్కూల్ హాస్టల్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చీకోటి మంజుల, ఎడ్ల రమేశ్ కోరారు. ఈ మేరకు జిల్లా ఉపాధ్యక్షురాలు గొర్రె సుజాత, కార్యదర్శి గండు సుమలతతో కలిసి సోమవారం డీఆర్వోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా మోడల్ స్కూల్ హాస్టళ్లలో ఆరువేల వేతనంతో పనిచేస్తున్నామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వాపోయారు.

తెలంగాణలో నెంబర్ వన్ కరీంనగర్ పాల డైరీ

● రాష్ట్ర పశుగణాభివృద్ధి శాఖ ఛైర్మెన్ రాజేశ్వర్‌రావు

వేములవాడ టౌన్ : తెలంగాణలో కరీంనగర్ పాల డైరీ నెంబర్‌వన్‌లో ఉందని రాష్ట్ర పశుగణాభివృద్ధి శాఖ ఛైర్మన్ రాజేశ్వర్‌రావు అన్నారు. వేములవాడ మండలం ఆగ్రహారం పాలడైరీలో సోమవారం ఖాతాదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 326 మంది ఖాతాదారుల పిల్లలకు కళ్యాణమస్తు కింది పుస్తె,మట్టెలు అందజేశామన్నారు.ఈసమావేశంలో డైరెక్టర్ ఎం ప్రభాకర్, అసిస్టేంట్ మేనేజర్ రవీందర్, సూపర్‌వైజర్లు ఎల్లయ్య, అనంతరెడ్డి, శ్రీనివాస్, తిరుపతి, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

30న గురుకుల బాలికల విద్యాలయ ప్రవేశ పరీక్ష

కరీంనగర్ టౌన్: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయంలో 5వ తరగతిలో ఖాళీగా ఉన్న 94 ఎస్సీ బాలికల సీట్లను భర్తీ చేసేందుకు ఈ నెల 30న చింతకుంటలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో ఉదయం 11 నుండి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు రీజనల్ కో-ఆర్డినేటర్ ఆర్ అనంతలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థుల జాబితాలను అదేరోజు సాయంత్రం 4 గంటలకు ప్రకటిస్తామని పేర్కొన్నారు.

ఐటీఐలలో ఖాళీ సీట్ల భర్తీకి సర్టిఫికెట్ల పరిశీలన

కరీంనగర్ టౌన్: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలలో 2017-18 విద్యాసంవత్సర నిర్వహించిన మొదటి, రెండు విడతల్లో భర్తీ చేయగా మిగిలిన 1010 సీట్లను భర్తీ చేసేందుకు ఈ నెల 29, 30 తేదీల్లో గతంలో సీట్ల కొరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలించనున్నట్లు కరీంనగర్ ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ బి సత్తయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి.

WhatsApp

విలేకరుల ఫోన్ నంబర్లు

మానకొండూర్	91005 73922
తిమ్మాపూర్	88863 61515
శంకరపట్నం	98665 69102
గన్నేరువరం	94413 92974
చిగురుమామిడి	94402 84269

ఈఈపై చర్యలు తీసుకోవాలి

● దళిత సంఘాల డిమాండ్


నిరసన తెలుపుతున్న దళిత సంఘాల నాయకులు

తిమ్మాపూర్: దళిత యువ ఇంజనీర్ దేవి శ్రీకాంత్ మృతికి కారణమైన ఈఈపై వెంటనే చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అంబేద్కర్ సంఘ భవనంలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. కొమురంభీం జిల్లాలో తన ఆత్మహత్యకు ఈఈ రఘువీరెడ్డి వేధింపులే కారణమని యువ ఇంజనీర్ దేవి శ్రీకాంత్ మరణ వాంగ్మూలంలో స్పష్టంగా రాసినప్పటికీ ప్రభుత్వం గానీ, పోలీసు యంత్రాంగంగానీ చర్యలు తీసుకోవపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సమాచారం లేకున్నా ఊహించి కేసులు పెడుతున్న పోలీసులు, ఒక దళిత ఇంజనీర్ సుసైడ్ నోట్ ద్వారా తన చావుకు కారణం తెలిపినా అతడు అగ్ర వర్గాలకు చెందిన వ్యక్తి కావడంతో ఏమీ చేయడం లేదని విమర్శించారు. మూడు, నాలుగు రోజులైనా ఈఈపై చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. వెంటనే సంబంధిత ఈఈపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, మృతుడి కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో దళితులకు కనీసం స్వేచ్ఛగా బతికే హక్కు లేకుండా పోయిందన్నారు. దళితులపై జరుగుతున్న దాడులపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దొరల పాలన కొనసాగుతోందని నిత్యం ఏదో ఒకచోట దళితులపై దాడులు జరుగుతున్నా ముఖ్యమంత్రి కేసీఆర్, దళిత ఎంపీలు, ఎమ్మెల్యేలకు కనబడం లేదా అని వారు ప్రశ్నించారు. దళితులపై జరుగుతున్న దాడులపై ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకుంటే రాబోయే కాలంలో దళితుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి బోయిని కొమురయ్య, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మేడి అంజయ్య, ఎస్సీ, ఎస్టీ సర్వంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్కపెల్లి సంపత్, నాయకులు సొల్లు అజయ్‌వర్మ, గూడ కమలాకర్, రెడ్డిగాని రాజు, సిరిసిల్ల నర్సయ్య, ఎలగందుల మోహన్, శంకర్, గడ్డం తిరుపతి పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రసమయి

గన్నేరువరం: మండలంలోని గుండ్లపల్లి, జంగపల్లి గ్రామాల్లో సోమవారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బాధిత కుటుంబాల ఇంటికి వెళ్లి సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. గుండ్లపల్లికి చెందిన శేఖర్‌కు 60 వేల, జంగపల్లికి చెందిన సుందరవ్వకు 11 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తన్నీరు శరత్‌రావు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగాల మల్లారెడ్డి, సర్పంచులు చాడ కృష్ణ మోహన్ రెడ్డి, జి రమేశ్‌బాబు, హన్మాండ్ల మల్లేశం, బొజ్జ కనకయ్య, కొర్వి తిరుపతి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

మానకొండూర్: మండల ప్రజలు ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కేవీ మహేందర్ సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో అధికారులు 18 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో నేరుగా దరఖాస్తు చేసుకొని పరిష్కరించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో కరక వెంకట్రాంరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ కిరణ్‌కుమార్‌రెడ్డి, వీఆర్వోలు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మృతదేహంతో ట్రాక్టర్ యజమాని ఇంటి ఎదుట ఆందోళన


మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న సీఐ

శంకరపట్నం: మండలంలోని ఎరడపల్లి ట్రాక్టర్ డ్రైవర్ కోయ్యడ రాములు ఇంటి ఎదుట గ్రామస్థులు సోమవారం మృతదేహంతో పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. ఆదివారం గ్రామ రహదారిపై ట్రాక్టర్ ఢీకొని దూడం రాజమౌళి మృతి చెందిన విషయం తెలిసిందే. ట్రాక్టర్ డ్రైవర్, యజమాని కోయ్యడ రాములే ప్రమాదానికి కారణమని అతడి ఇంటి ఎదుట ఆందోళన నిర్వహించారు. చీపురు కట్టలు విక్రయించి కుటుంబాన్ని పోషించుకునే రాజమౌళి మరణంతో అతడి కుటుంబం దిక్కు లేకుండా పోయిందన్నారు. అతడి మృతికి కారణమైన రాములుపై చర్యలు తీసుకోవాలని హుజూరాబాద్ రూరల్ సీఐ రవికుమార్‌కు, ఎస్సై ఎల్ శ్రీనుకు విజ్ఞప్తి చేశారు. హుజూరాబాద్ రూరల్ సీఐ రవికుమార్ రాములుపై చట్టం ప్రకారం కేసు నమోదు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో గ్రామస్థులు ఆందోళన విరమించారు.

వీణవంక తహసీల్దార్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

శంకరపట్నం: వీణవంక తహసీల్దార్ పెరుమాండ్ల సంపత్‌పై చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు మండలంలోని కాచాపూర్ నివాసి, అఖిల భారత రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి సోమవారం తెలిపారు. సంపత్ శంకరపట్నం తహసీల్దార్‌గా పని చేసినప్పుడు భూమికి సంబంధించిన తప్పుడు ప్రొసిడింగ్ జారీ చేశాడన్నారు. భూమి క్రమబద్ధీకరణకు మీ సేవలో తన తండ్రి లింగంపల్లి తిరుపతిరెడ్డి దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఈ దరఖాస్తును స్వీకరించిన అనంతరం రెవెన్యూ అధికారులు ఇరుగుపొరుగు రైతులతో విచారణ కూడా చేశారన్నారు. దాన్ని పరిగణలోకి తీసుకోకుండా చాడ ఈశ్వరమ్మ అనే మహిళ దరఖాస్తు చేసుకున్న రోజే విచారణ లేకుండా విరాసత్ చేసినట్లు ప్రొసిడింగ్ జారీ చేశారని తెలిపారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన తహసీల్దార్ సంపత్, ఇన్‌చార్జి వీఆర్వోలపై సమగ్ర విచారణ జరుపాలన్నారు. గ్రామంలో విచారణ జరుపాలని హుజూరాబాద్ ఆర్డీవోకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు శ్రీనివాస్‌రెడ్డి వివరించారు.

వినతిపత్రం అందజేత

తిమ్మాపూర్: మండలంలోని నేదునూరు గ్రామానికి రహదారి సమస్యను పరిష్కరించాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గ్రామస్థులు వినతిపత్రం సమర్పించారు. ఎన్నిసార్లు అధికారులను కలిసినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చాడ రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ కోరెపు లక్ష్మణ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

పెన్షన్ విద్రోహ దినాన్ని విజయవంతం చేయాలి

మానకొండూర్: సెప్టెంబర్ 1న నిర్వహించే పెన్షన్ విద్రోహ దినాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని డీటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి కోయ్యేడ చంద్రమౌళి పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో సోమవారం డీటీఎఫ్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పెన్షన్ అనేది ప్రభుత్వాలు కల్పించే బిక్ష కాదని, అది ఉద్యోగుల హక్కు అని అన్నారు. ప్రపంచ బ్యాంకు ఆదేశాల మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల హక్కులను కాలరాస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు కె వెంకటేశ్వర్లు, ఇ అమరేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు వై ఉమారాణి, జిల్లా కార్యదర్శులు వెంకట్రాంలు, రాంమోహన్, శ్రీధర్, స్వప్న, సంపత్ ఉన్నారు.

హామీలు నెరవేర్చడంలో కేసీఆర్ విఫలం

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి

చిగురుమామిడి: తెలంగాణ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో సీఎం కేసీఆర్ విఫలమయ్యారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని బీజేపీ కార్యలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి దత్తత తీసుకున్న ఎర్రవెల్లిలో నిర్మించినట్లు మిగితా గ్రామాల్లో కూడా అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూంలు నిర్మించే వరకు బీజేపీ ఉద్యమాలు నిర్వహిస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈనెల 30న మండలంలోని రామంచ గ్రామం నుంచి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వరకు బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పాదయాత్రలో దాదాపు 200ల మంది లబ్ధిదారులతో పాటు తమ పార్టీ కార్యకర్తలు, నాయకులు తహసీల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహిస్తామని తెలిపారు. కేంద్రం నుంచి వచ్చే నిధులను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని ఆయన ఆరోపించారు. సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు ముక్కెర సదానందం, ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్, కూన శంకర్ తదితరులు ఉన్నారు.

మృతుల కుటుంబాలను ఆదుకుంటాం

● హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్


మృతురాలు భర్తను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

చిగురుమామిడి: వివిధ కారణాల చేత, అనారోగ్యాలతో చనిపోయిన వారి కుటుంబాల సభ్యులను సీఎం సహాయ నిధి నుంచి ఆదుకుంటామని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ సోమవారం అన్నారు. ఆయన వెంట ఎంపీపీ తాడూరి కిష్టయ్య, సర్పంచ్‌లు మకుటం రాజయ్య, తిరుపతిరావు, జడ్పీటీసీ చంద్రయ్య, ఎంపీటీసీలు, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణమాచారి, జిల్లా ప్రచార కార్యదర్శి పన్యాల శ్యాంసుదర్‌రెడ్డి, ముప్పిడి దేవేందర్‌రెడ్డి, సాంబారి కొంరయ్య తదితరులు ఉన్నారు.

ఫసల్ బీమా పథకానికి 31 వరకు గడువు

తిమ్మాపూర్: ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకంలో భాగంగా వరి పంటకు ఈ నెల 31 వరకు గడువుందని మండల వ్యవసాయాధికారి మమతారెడ్డి తెలిపారు. వరిపై రుణం తీసుకునే రైతులు రిన్యూవల్ చేసుకొని ఇన్స్యూరెన్సు చేయించుకోవాలని తెలిపారు. ఆసక్తి గల రైతులు ఎకరాకు 580 రూపాయలు చెల్లించాలన్నారు. పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్‌కార్డు జిరాక్స్ చోళమండం జనరల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ పేరున డీడీ తీసుకొని వ్యవసాయాధికారి కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

శ్రీచైతన్య కళాశాలలో ఒరియంటేషన్


మాట్లాడుత్ను చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్

తిమ్మాపూర్: మండలంలోని శ్రీచైతన్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, పీజీ కళాశాల, ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికాల్ సైన్సెస్‌లకు చెందిన ప్రథమ సంవత్సర విద్యార్థులకు, ఎంబీఏ, ఎంసీసీ విద్యార్థులకు ఒరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఉన్నత చదువు అనంతరం విఫణిలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సరైన నైపుణ్యాలు ఉన్నవారికే లభ్యమవుతాయని తెలిపారు. విద్యార్థులు తదితర కోర్సుల్లోని పాఠ్యాంశాల్లో పట్టు సాధించి ఉపాధికి కావాల్సిన కమ్యూనికేషన్, మృదు, సాంకేతిక నైపుణ్యాల్లో నిష్ణాతులు కావాలని సూచించారు. ఎంబీఏ అనంతరం కంపెనీల్లో మేనేజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్‌లుగా కాకుండా ఔత్సాహిక వ్యాపారులుగా నూతన కంపెనీలను నెలకొల్పాలన్నారు. మంచి మేనేజర్ పేరుతోపాటు ఉత్తమ నాయకత్వ లక్షణాలు కలిగిన నాయకులుగా రాణించాలన్నారు.

బహుముఖ కోణాల్లో రాణించిన యువతకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్‌వీఆర్‌కే చలం, డాక్టర్ ప్రసాదరాజు, డాక్టర్ నీలిమలతోపాటు విభాగాధిపతులు కల్యాణి, నరేందర్, ఉదయ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ గ్రామ కమిటీల ఏర్పాటు

శంకరపట్నం: మండలంలోని గద్దపాక, చింతలపల్లి గ్రామాల్లో బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సభ్యుల సమావేశాన్ని సోమవారం వేర్వేరుగా నిర్వహించి నూతన కమిటీలను ప్రకటించారు. గద్దపాక అధ్యక్షుడిగా భూమయ్య, ఉపాధ్యక్షుడిగా రవి, ప్రధాన కార్యదర్శిగా కిష్టయ్య, కోశాధికారిగా శంకరయ్య, చింతలపల్లె గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఓదెయ్య, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రాజయ్య, కోశాధికారిగా సంజీవ్‌లతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా అధ్యక్షుడు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

హరితహారం ప్రతిష్టాత్మకం

సహజలో హరితహారంలో పాల్గొన్న మంత్రి హరీష్ రావు



కళాశాలలో మొక్కలు నాటుతున్న మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యేలు

కొత్తపల్లి: పర్యవరణ సమతుల్యాన్ని కాపాడటానికి సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని కొత్తపల్లి గ్రామశివరులో గల సహజ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన హరితహారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి హరీష్‌రావు హాజరయ్యారు. చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, జడ్పీ చైర్ పర్సన్ తుల ఉమ, నీటి పారుదల శాఖ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డితో కలిసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందుతోందన్నారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక రైతులకు మేలు చేసే విధంగా పలు పథకాలు చేపట్టామని ఆయన అన్నారు. మిషన్, భగీరథ, మిషన్ కాకతీయ దేశానికే ఆదర్శంగా నిలస్తుందన్నారు. విద్యార్థులు అన్నింట్లో రాణించాలని, తెలుగు వారు అన్ని రాష్ట్రాల్లో ఉన్నత పదవుల్లో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులందరు హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నగరాన్ని అభివృద్ధి చేయడంలో ముందున్నారని కొనియాడారు. 25 ఎకరాల్లో ఐటి పార్కు వస్తుందని ఇప్పుడు చదివే ఇంజనీర్లకు ఐటీ కంపెనీల్లో ఉద్యోగాలు సిద్ధంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పి దేవేందర్‌రావు, మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేష్, ఎంపీపీ వాసాల రమేష్, జెడ్పీ కోఅప్షన్ సభ్యుడు జమీలొద్దీన్, సర్పంచ్ నందెల్లి పద్మ, ఎంపీటీసీలు ఏదుల్ల శేఖర్, నాగరాణి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు జువ్వాడి రాజేశ్వర్‌రావు, కాశెట్టి శ్రీనివాస్, పెద్ది రమేష్ పాల్గొన్నారు.

మా గోడు వినండి..

సమస్యల పరిష్కారం కోసం అర్జీల వెల్లువ



సుభాష్‌నగర్: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఆర్జీదారులు, ఫిర్యాదుదారులు కలెక్టరేట్‌లో సోమవారం డీఆర్‌వో ఆయేషా మస్రత్ ఖానంకు వినతులు సమర్పించారు. వాటిని పరిశీలించిన డీఆర్‌వో వారి సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

● ఏడు నెలలుగా పింఛన్ అందడం లేదు...

చితుకూరి పెద్ద అయిలయ్య, చెర్లబుత్కూర్, కరీంనగర్



నాకు 200 రూపాయలు ఇచ్చినప్పటి నుంచి పింఛన్ వస్తుంది. పెరిగిన పింఛన్ కూడా కూడా వచ్చింది కానీ ఏడు నెలలుగా పింఛన్ వస్తలేదు. గ్రామ పంచాయతీలో అడిగినా వస్తది అని అంటున్నారు. కానీ రావడం లేదు. ఏడు నెలల నుంచి పింఛన్ రాకపోవడంతో చాలా కష్టమవుతోంది. 90 ఏళ్ల వయస్సులో ఏ పనిచేసుకొని బతుకుతం. అందుకే కలెక్టర్ సార్‌కు దరఖాస్తు చేసుకుందామని వచ్చిన.

● ఆపరేషన్ చేయాలి సహాయం చేయండి...

కొండ నర్సింగం, దేవంపల్లి, మానకొండూర్ మండలం



నా కొడుకు రోహిత్(11) రెండు సంవత్సరాల క్రితం బడిలో చెట్టు పై నుంచి కిందపడ్డాడు. కుడికాలు విరిగింది. ఆపరేషన్ చేసి కాలులో రాడ్డు వేశారు. రెండేళ్ల తర్వాత దానిని తొలగించాలని డాక్టర్లు చెప్పారు. ఇప్పుడు రాడ్‌ను తీయడానికి ఆపరేషన్ చేయాలంటున్నారు. కూలి పని చేసుకొని బతికేవాళ్లం అన్ని పైసలు లేవు. కలెక్టర్ దయతలచి మాకు ఆపరేషన్‌కు కావాల్సిన ఆర్థిక సహాయం చేయాలని కోరుతున్నాం.

● పంట కాలిపోయింది... పరిహారం అందడం లేదు..

- కల్లెపెల్లి కొమురయ్య, ఖాసింపేట, గన్నేరువరం మండలం



పంట చేతికి వచ్చింది వరి కోసే మిషన్ కోసం తిరుగుతున్నా కిరాయికి దొరకలేదు. రోజు పంట కాపాలా ఉన్నా మిషన్ కోసం ఊర్లోకి వెళ్లాను. కొద్దిసేపటికే పంట కాలిపోయింది. పంట మొత్తం బూడిదయింది. కనీసం నష్టపరిహారమైనా ఇప్పించాలని అందరికీ దరఖాస్తు చేసుకున్నా. ఎవరూ స్పందించలేదు. మరోసారి ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడానికి వచ్చాను.

అర్బన్ బ్యాంకు ఎన్నికలకు మోగిన నగారా

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంకు పాలకవర్గ ఎన్నికల నగరా మోగింది. ఆవిర్భావం నుంచి కాంగ్రెస్ పార్టీ గుప్పిట్లోనే ఉంటున్న ఈ బ్యాంకును ఎలాగైనా కైవసం చేసుకోవాలని ఎన్నికలను వాయిదావేయించేందుకు అధికారపార్టీకి చెందిన కొందరు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. పార్టీలకతీతంగా జరిగే ఎన్నికలైనా రాజకీయపార్టీలు వీటిని ప్రతిష్టాత్మకంగానే తీసుకుంటూ ఆయా పార్టీల నాయకులతో ప్రత్యేక ప్యానల్స్‌ను ఏర్పాటు చేసుకొని ఎన్నికల బరిలో నిలపడం ఆనవాయితీగా వస్తోంది. ఇప్పటి వరకు జరిగిన అన్ని పాలకవర్గ ఎన్నికల్లో కాంగ్రెస్ పై'చేయి' సాధిస్తోంది. తిరిగి బ్యాంకును 'హస్త'గతం చేసుకునేందుకు ఆ పార్టీ సీరియస్‌గానే పావులు కదుపుతోంది.

● గులాబీ జెండా ఎగురవేయాలని టీఆర్ఎస్ యత్నాలు..

అధికార టీఆర్ఎస్ పార్టీ కూడా ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఎట్టి పరిస్థితిలో ఈసారి జరిగే ఎన్నికల్లో బ్యాంకుపై గులాబీ జెండాను ఎగురవేసేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఇందులో భాగంగానే గత పాలకవర్గ పదవీకాలం ఏప్రిల్ 15, 2017న ముగియగా, పాత పాలకవర్గం పదవీకాలాన్ని పొడగించకుండా ఆ మరుసటి రోజు 16వ తేదీన జాయింట్ కలెక్టర్‌కు ఇన్‌చార్జీ చైర్మన్‌గా, జిల్లా సహకార అధికారితోపాటు మరో ఆరుగురు టీఆర్ఎస్ నాయకులను పాలకవర్గసభ్యులుగా నామినేట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మూడున్నర నెలల తర్వాత కలెక్టర్ బ్యాంకుకు సహకారశాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కె మాధవరావును స్పెషల్ ఆఫీసర్‌గా నియమించి, ఎన్నికల ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఆయన సోమవారం ఓటర్ల తుదిజాబితాను విడుదల చేయడంతోపాటు ఎన్నికల నోటిఫికేషన్‌ను కూడా జారీ చేశారు. సిరిసిల్ల అర్బన్ బ్యాంకు పాలకవర్గ పదవీకాలం ముగియగా అక్కడ తాజామాజీ పాలకవర్గసభ్యుల పదవీకాలాన్ని పొడగించిన రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ తమ పదవీకాలాన్ని పొడగించకుండా రాజకీయలబ్దికోసమే జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసిందంటూ గత పాలకవర్గంలోని కొందరు సభ్యులు కోర్టును ఆశ్రయించారు. కోర్టు తీర్పు ఇంకా వెలువడలేదు. కొంత మంది బ్యాంకు సభ్యుల ఇంటి నంబర్లు సరిగా లేవని, ఆధార్‌కార్డులతో ఓటరు లిస్టును అనుసంధానం చేయాలని, బోగస్ ఓట్లను ఏరివేసే వరకు ఎన్నికలను వాయిదావేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలను సమర్పించారు. వాటిని పట్టించుకోకుండా ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్‌ను జారీ చేయడంతో రాజకీయం వేడెక్కింది.

● సోదరుల మధ్య సమరం

తాజా మాజీ అధ్యక్షుడు కర్ర రాజశేఖర్ వరుసగా రెండుసార్లు చైర్మన్‌గా సేవలందించారు. మూడోసారి కూడా ఆయన బరిలో నిలిచేందుకు ఆసక్తి చూపుతు న్నారు. స్థానిక శాసనసభ్యుడు గంగుల కమలాకర్ తాజామాజీ చైర్మన్ కర్ర రాజశేఖర్ సోదరుడు కర్ర సూర్యశేఖర్‌ను ప్రత్యేక పాలకవర్గంలో డైరెక్టర్‌గా నియమించారు. ఈ నియామకంతో ఇద్దరు సోదరుల మధ్య రాజకీయపోరు జరిగేందుకు బీజం పడింది. మొదటి నుంచి సభ్యత్వాలు చేయించుకొని బ్యాంకు ఓటర్లలో పట్టుపెంచుకొని కాంగ్రెస్ తిరుగులేని శక్తిగా ఉండగా టీఆర్ఎస్ ఎన్నికలు వాయిదా వేస్తే తాము కూడా కొత్తగా సభ్యత్వాలను నమోదు చేయించి కాం గ్రెస్‌కు చెక్‌పెట్టవచ్చని భావించింది. ఎన్నికల వాయిదా కోసం ఆ పార్టీ నేతలు కొందరు చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో ఎన్నికలు అనివార్యమయ్యాయి. ఉన్న సభ్యులనే తమ రాజకీయాలకు అనుకూలంగా ఉన్నవారిని సమీకరించి వారి ద్వారా కాం గ్రెస్‌కు పోటీ ఇవ్వాలని టీఆర్ఎస్ భావిస్తున్నది. దీంతో ఈసారి ఎన్నికలు హోరాహోరీగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

● ఇప్పటికి వరకు కాంగ్రెస్‌దే ఆధిక్యం

1980లో ప్రారంభించిన బ్యాంకులో ఇప్పటి వరకు జరిగిన పాలకవర్గ ఎన్నికల్లో కాంగ్రెస్ మినహా ఇతర పార్టీ ఒక్కసారి కూడా అధికారంలోకి రాలేదు. మొదటి అధ్యక్షుడిగా గోపు లింగారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ఆ తర్వాత మూడేళ్లకొకసారి జరిగిన ఎన్నికల్లో ముదసాని కనుకయ్య వరుసగా రెండుసార్లు చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఐదేళ్ల పదవీకాలంగా పొడగించిన తర్వాత బొమ్మరాతి రాజేశం, డి శంకర్ ఒక్కోసారి చైర్మన్‌గా కొనసాగారు..

● 5న నామినేషన్ల స్వీకరణ...14న ఎన్నికలు

- సెప్టెంబర్ 5వ తేదీన నామినేషన్లను స్వీకరిస్తారు.
- 6వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ
- 7న పోటీలో నిలిచిన అభ్యర్థు ల తుదిజాబితాను విడుదల చేస్తారు.
- కరీంనగర్‌లోని సెయింట్ ఆల్ఫోన్స్ ఉన్నత పాఠశాలలో, జగిత్యాలలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 14న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నికలు నిర్వహిస్తారు.
- మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేసిన అనంతరం ఫలితాలను ప్రకటిస్తారు.

● కరీంనగర్‌లో 17,625, జగిత్యాలలో 5,035 మంది సభ్యులు

కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంకుకు కరీంనగర్, జగిత్యాలలో రెండుశాఖలున్నాయి. కరీంనగర్‌శాఖలో 17,625 మంది సభ్యులుండగా జగిత్యాలలో 5,035 మంది సభ్యులున్నారు. మూడు వందల రూపాయలకు పైగా ఖాతాలో డిపాజిట్ కలిగిన వారికి మాత్రమే ఓటు హక్కు కల్పించారు. దీంతో కరీంనగర్‌లో 10,715 మంది సభ్యులు, 2,892 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మొత్తం 22వేల 670 మంది సభ్యుల్లో 13,607 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఐదేళ్ల పదవీకాలం కోసం బ్యాలెట్ పద్ధతిలో కరీంనగర్, జగిత్యాలలో కలిపి మొత్తం 12 మందిని డైరెక్టర్లుగా ఎన్నుకుంటారు. డైరెక్టర్ల తొలి సమావేశంలో చైర్మన్, వైస్ చైర్మన్లను వారిలో నుంచి ఎన్నుకుంటారు. బ్యాంకులో సభ్యత్వం కలిగిన ఇద్దరిని కో అప్షన్ సభ్యులుగా ఎన్నుకుంటారు. బ్యాంకులో సభ్యత్వం కలిగి ఉన్నవారు మాత్రమే డైరెక్టర్‌గా పోటీ చేసేందుకు అర్హులు. పోటీ చేసే ఓసీ అభ్యర్థులు నామినేషన్‌తోపాటు 1000 రూపాయలు, బీసీ అభ్యర్థులు 400, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 200 చొప్పున డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుంది. బ్యాంకు సభ్యత్వ నమోదు కార్డు, ఆధార్‌కార్డును జత చేసి ఎన్నికల అధికారికి అందజేయాల్సి ఉంటుంది. పోటీచేసే అభ్యర్థులను బ్యాంకు సభ్యుల్లో ఒకరు ప్రతిపాదించాల్సి ఉంటుంది, మరొకరు బలపరచాల్సి ఉంటుంది. ఇప్పటికే కొంత మంది ఔత్సాహిక అభ్యర్థులు ప్రచారాన్ని కూడా ప్రారంభించారు.

● ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

అర్బన్ బ్యాంకు పాలకవర్గ ఎన్నికలకు బ్యాంకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. సభ్యులను తుది జాబితాను విడుదల చేసిన అధికారులు నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. కరీంనగర్, జగిత్యాలలో ఎన్నికలను నిర్వహించి, ఓట్ల లెక్కింపునకు అవసరమైన ఏర్పాట్లు పూర్తయినట్లు పేర్కొన్నారు.

అనుమానితులపై నిఘా

కరీంనగర్ క్రైం : గణేష్ నవరాత్రి ఉత్సవాలు, బక్రీద్ పండుగల నేపథ్యంలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా కమిషనరేట్ పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇప్పటికే కమిషనరేట్ అంతటా ఇరుమతాలకు చెందిన పెద్దలతో 'మోహల్లా' (వాడలో సమావేశం) సమావేశాలు, గ్రామాలు, మండలాలు, పట్టణాలలో 'పీస్' కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నారు.

తాజాగా కమిషనరేట్ పరిధిలోని 21 పోలీసు ఠాణాల పరిధిలో పోలీసు రికార్డుల్లో ఉన్న కమ్యునల్ సస్పెక్ట్స్, రౌడీ షీటర్స్, కేడీ షీటర్స్, డీసీ షీటర్స్, లాండ్ గ్రాబర్స్‌ను ఠాణాలకు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి తహసీల్దార్ ఎదుటబైండోవర్ చేస్తున్నారు.

● బ్లూకోట్స్ గస్తీ తీవ్రం..

దొంగతనాలు, దోపిడీలు, రౌడీయిజం, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలకు పాల్పడేవారిపై బ్లూకోట్స్ బృందాలతో నిఘాను తీవ్రతరం చేశారు. హిస్టరీషీట్‌లో పేర్కొన్న నేరస్థులను వ్యక్తిగతంగా ఠాణాలకు పిలిపిస్తున్న పోలీసులు వారి గత నేర చరిత్రతోపాటు సమగ్ర వివరాలు సేకరిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లోని భూములు, ఇళ్ల స్థలాలకు సంబంధించిన వివాదాల్లో కొందరు రౌడీషీటర్లు తలదూర్చుతూ స్థల, భూముల యజమానులను బెదిరింపులకు గురిచేస్తూ సెటిల్‌మెంట్లు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీంతో వారందరిపై నిఘా పెడుతున్నారు

కమిషనరేట్‌లో నమోదైన హిస్టరీ షీట్ వివరాలు..

డీసీ షీట్	25
కేడీ షీట్	11
సస్పెక్ట్ షీట్	131
రౌడీ షీట్	120
కమ్యూనల్ సస్పెక్ట్	38
మొత్తం	325

● 321 మందిపై హిస్టరీ షీట్‌లు....

కరీంనగర్ పోలీసు కమిషనరేట్‌లో 4 పోలీసు సర్కిళ్ల పరిధిలోని 21 పోలీసు ఠాణాల్లో 321 మందిపై హిస్టరీ షీట్‌లు పోలీసు రికార్డుల్లో ఉన్నాయి. పోలీసు కమిషనరేట్ ఏర్పాటు తరువాత నేరాలకు పాల్పడిన 58 మందిపై కొత్తగా హిస్టరీ షీట్స్ తెరవగా, సత్ప్రవర్తన కలిగిన 54 మందిపై హిస్టరీ షీట్‌లను రద్దు చేశారు. రౌడీయిజం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేయటం, బెదిరించి, దాడులకు తెగబడి గాయపరచడం, హత్యలు, కిడ్నాప్‌లు, మహిళలను టీజ్ చేయటం తదితర రౌడీ సంఘటనలకు పాల్పడిన వ్యక్తులపై మూడు సార్లు కేసులు నమోదైన పక్షంలో ఆ నిందితుడితో స్థానికంగా ఘర్షణలు చోటు చేసుకుంటాయని భావిస్తే పోలీసులు అతనిపై రౌడీషీట్ ఓపెన్ చేస్తారు. రౌడీషీట్ నమోదైన తరువాత ప్రతినెలా ఆ వ్యక్తి కదలికలపై పోలీసులు రికార్డును తయారు చేస్తారు. ప్రతి సంవత్సరం రౌడీషీట్‌ను రెన్యూవల్ చేస్తారు. పదేళ్లకుపైగా ఒక్క నేర సంఘటనకు కూడా పాల్పడని పక్షంలో ఆ వ్యక్తి ప్రవర్తనపై డివిజనల్ స్థాయి పోలీసు అధికారి విచారణ జరిపి అతనిపై రౌడీషీట్‌ను ఎత్తివేయడానికి ఉత్తర్వులు జారీ చేస్తారు. ఠాణా పరిధిలో ఎక్కడ నేర సంఘటన, అల్లర్లు, టీజింగ్, ఘర్షణలు చోటు చేసుకున్నా ఆ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లు ఆ సంఘటనలో తలదూర్చారా? అనేది పరిశీలిస్తారు.



మాట్లాడుతున్న పోలీస్ కమిషనర్ కమలాసన్‌రెడ్డి

రాత్రి వేళ పోలీసు పెట్రోలింగ్ సమయాల్లో కూడా రౌడీషీటర్ల ఇళ్ల వద్ద తనిఖీ చేసి రికార్డులో నమోదు చేస్తుంటారు. ఎన్నికల సమయాల్లో, ఇతర ముఖ్యమైన పండుగలు, ఇతర అత్యవసర సమయాల్లో ఈ రౌడీషీటర్లను ఠాణాలకు పిలిపించి కౌన్సెలింగ్ చేయటంతోపాటు బైండోవర్ కూడా చేస్తుంటారు.

ప్రతి గ్రామం అంకాపూర్‌గా ఎదగాలి

● రూ. 6500 కోట్లతో పంట రుణాలకు నిధి ఏర్పాటు ● రైతు అవగాహన సదస్సులో మంత్రి ఈటల రాజేందర్

ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి: రైతులు అనాథలు కాదని, సంఘాలుగా ఏర్పడి శాసించే స్థాయికి చేరాలని, ప్రతి గ్రామం అంకాపూర్‌గా ఎదగాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన రైతు అవగాహన సదస్సుకు హాజరై ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రైతు సంక్షేమంకోసం పాటుపడుతున్నదన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని ఆయన తెలిపారు. గడిచిన రబీ సీజన్‌లో రాష్ట్రంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 8 వేల కోట్ల రూపాయల విలువలైన 40 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. ఏ ఒక్క రైతుకు ఇబ్బందులు కలుగకుండా సకాలంలో డబ్బులు చెల్లించామన్నారు. రైతులు ఒక సంఘంగా ఏర్పడి తాము పండించిన పంటను గిట్టుబాటు ధరలకు పంట ఉత్పత్తులను అమ్ముకుని ఆర్థిక పరిపుష్టిని సాధించేందుకు సీఎం కేసీఆర్ రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేయాలని సంకల్పించాలన్నారు. 15 మందితో గ్రామ సంఘం, 24 మందితో మండల, జిల్లా సంఘం, 42 మందితో రాష్ట్ర కమిటీ ఏర్పాటవుతుందన్నారు. గిట్టుబాటు ధరలు పొందేందుకు 500 కోట్లతో నిధి ఏర్పాటు చేశామని, రైతులకు పంట రుణాలు ఇచ్చేందుకు 6,500 కోట్ల నిధులను రాష్ట్ర కమిటీ ప్రభుత్వం కార్పస్ ఫండ్‌గా ఇవ్వనుందన్నారు. టీఆర్‌ఎస్ పార్టీ రైతుల కోసం ఏమీ చేయడం లేదంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు చిల్లరగా మాట్లాడుతున్నారని, మాది అలాంటి గుణం కాదన్నారు. 2018 జూన్ నాటికి పాత కరీంనగర్ జిల్లా వాటర్ హబ్‌గా, సీడ్, రైస్‌బౌల్ ఆఫ్ తెలంగాణగా మారబోతున్నాయని అన్నారు. రెండు పంటలకు నీళ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని అన్నారు.

మిషన్ కాకతీయ ద్వారా చెరువులకు కళ

పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వ్యవసాయాన్ని పండుగలా చేస్తున్నాడని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన విధ్వంసాన్ని పొగొట్టేందుకు సీఎం కేసీఆర్ పరితపిస్తున్నారన్నారు. రైతుల కోసం మిషన్ కాకతీయ ద్వారా చెరువులను బాగు చేశామని, సకాలంలో విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచామని, 24 గంటల కరెంట్ ఇస్తున్నామని, 1700 కోట్ల రుణమాఫీ చేస్తే కాంగ్రెస్ నేతలు ఏడుస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, జీవన్‌రెడ్డి తామేదో చేసినట్లుగా మాట్లాడుతున్నారన్నారు. ఎస్సారెస్పీని ప్రత్యేక శ్రద్ధతో కట్టలేదని మాజీ ప్రధాని దేశంలో పలు ప్రాజెక్టులు కట్టే క్రమంలో ఇక్కడ నిర్మించారే తప్ప ప్రత్యేకంగా కట్టలేదన్నారు. ఎస్సారెస్పీ ఎగువ భాగాన మహారాష్ట్ర ప్రభుత్వం బాబ్లీ వంటి ప్రాజెక్టులను కడితే చూస్తూ ఊరుకున్నారన్నారు. జూన్ 1 నుంచి ఆగస్టు 15 వరకు కురిసిన వర్షాల వల్ల గోదావరి గుండా 200 టీఎంసీల నీళ్లు సముద్రం పాలయ్యాయని, ఎస్సారెస్పీలోకి 25 టీఎంసీల నీళ్లు కూడా రాలేదన్నారు. ఎస్సారెస్పీకి నీళ్లు వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని ఈ క్రమంలో దానికి జీవం పోసేందుకు సీఎం కేసీఆర్‌లా ఎప్పుడైనా ఆలోచించారా అని కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ చేపడితే మాజీ మంత్రి శ్రీధర్‌బాబు ఒక గుండాగా ప్రవర్తించారని ఆయన అన్నారు. రామగుండంను ఇండస్ట్రీస్ సిటీగా తీర్చిదిద్దుతామని, త్వరలోనే 6500 కోట్లతో ఒక పరిశ్రమను తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. రైతులకు పెట్టుబడులకు ఎకరానికి నాలుగు వేల రూపాయలు ఇవ్వడం చారిత్రాత్మకమని రైతులంతా సంఘటితంగా ముందుకు సాగాలన్నారు.



మంత్రి ఈటల, ఎంపీ సుమన్, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు

రైతు సమన్వయ సమితుల ఏర్పాటుతో రైతుల బతుకులు బాగు..

అంతకు ముందు ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రైతు సమన్వయ సమితిల ఏర్పాటుతో రైతుల బతుకులు బాగు పడతాయన్నారు. గ్రామాల్లో రైతు వికాస కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. వచ్చే ఖరీఫ్ నుంచి ఎకరానికి పంట పెట్టుబడుల కింద 4 వేల ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో, ఎస్సారెస్పీ పునరుజ్జీవనం జరిగి ఈ ప్రాంతానికి రెండు పంటలకు నీళ్లు వస్తాయన్నారు. పెద్దపల్లి అభివృద్ధి కోసం మరిన్ని నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. ఎమ్మెల్సీ భానుప్రసాదరావు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో రైతులకు ఎకరానికి 4 వేల చొప్పున పెట్టుబడి సాయాన్ని అందించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టెక్నికల్ సర్వీసెస్ చైర్మన్ డాక్టర్ రాకేష్ కుమార్, ఐసీడీఎస్ సమన్వయకర్త మూల విజయారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, జడ్పీటీసీ లంక సదయ్య, టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు పల్లె రాములు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని విద్యార్థి దుర్మరణం

● పెద్దపల్లి జిల్లా కొత్తపల్లి వద్ద రోడ్డు ప్రమాదం
● న్యాయం చేయాలంటూ గ్రామస్థుల ధర్నా



కుమార్ మృతదేహం వద్ద రోధిస్తున్న కుటుంబ సభ్యులు

పాలకుర్తి: పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామ బస్టాండ్ వద్ద సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. రోడ్డు ప్రమాదంలో విద్యార్థి అక్కడిక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆందోళనకు దిగారు. సోమవారం ఉదయం 8.30గంటలకు జరిగిన ఈ సంఘటనతో వెంటనే పెద్దఎత్తున గ్రామస్థులు చేరుకున్నారు. దాదాపు ఎనిమిది గంటల పాటు శవంతో ఆందోళనకు దిగారు. దీంతో రాకపోకలకు పూర్తి అంతరాయం కలిగింది. ధర్మారం ఎక్స్ రోడ్డు నుంచి కుక్కలగూడూరుకు వెళ్లే ప్రధాన రోడ్డుపై ఈ ప్రమాదం జరుగడం, బాధితులు ఆందోళనకు దిగడంతో వాహనాలన్నీ బసంత్‌నగర్ మీదుగా తరలించారు. సంఘటన వివరాలు...

కొత్తపల్లి గ్రామానికి చెందిన ఇతవేని కుమార్ (16) పెద్దపల్లి సింధూరు కళాశాలలో ఐటీఐ చదువుతున్నాడు. కుమార్ తండ్రి ఉపాధి కోసం దుబాయ్‌కి వెళ్లాడు. రోజువారిగా కుమార్ సోమవారం ఉదయం కూడా ఐటీఐకి వెళ్లేందుకు కొత్తపల్లి గ్రామం నుంచి కాలినడకన ప్రధాన రోడ్డు వరకు చేరుకుని బస్టాండ్‌లో నిల్చున్నాడు. అదే సమయంలో గ్రామానికి చెందిన గోలాడ లింగయ్య బైక్(టీఎస్ 02 ఈజే 3079)పై పెద్దపల్లికి వెళుతుండడంతో తాను కూడా వస్తానని కుమార్ లిఫ్ట్ అడిగాడు. ఇద్దరు కలిసి బైక్‌పై కొద్ది దూరం వెళ్లగానే మారేడుపల్లికి చెందిన నవయుగ లారీ ట్రాన్స్‌పోర్టుకు చెందిన లారీటిప్పర్(ఏపీ26 ఏ 1172) ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టింది. కుమార్ తలపై నుంచి, లింగయ్య చేతిపై నుంచి లారీ వెళ్లడంతో కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. లింగయ్య తీవ్రగా యాలపాయ్యాడు. ఈ విషయం గ్రామస్థులకు, కుటుంబ సభ్యులకు తెలియగానే పెద్దఎత్తున సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మొదట గుర్తు తెలియని వాహనంగా పోలీసులు భావించారు. అయితే పోలీసులు ప్రమాదంపై వాహనాల తనిఖీ చేయడంతో నవయుగ లారీ ట్రాన్స్‌పోర్టుకు చెందిన లారీగా గుర్తించారు. సంఘటనపై ఆగ్రహించిన కుటుంబ సభ్యులు, గ్రామస్థులు రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. ఉదయం నుంచి 8గంటల నుంచి వర్షంలో తడుస్తూ సాయంత్రం 5 వరకు ఆందోళన చేపట్టారు. ధర్మారం ఎస్‌ఐ బాబురావు, పెద్దపల్లి ఎస్‌ఐ జగదీశ్‌లు బాధిత కుటుంబ సభ్యులను సముదాయించినా వినకుండా ఆందోళన కొనసాగించారు. చివరికి మృతదేహాన్ని పోస్టుమార్టం చేసేందుకు మార్చురీకి తరలించి నవయుగ లారీ ట్రాన్స్‌పోర్టు వారిని పిలిపించి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

మృతుడి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు చేసిన ఆందోళనకు ప్రజా ప్రతినిధులు, నాయకులు మద్దతు ప్రకటించారు. కుమార్ కుటుంబానికి, గాయపడిన లింగయ్యకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈసాలతక్కళ్లపల్లి సర్పంచ్ ముక్కెర శ్రీనివాస్, జయ్యారం సర్పంచ్ గంగాధరి రమేష్, కన్నాల సర్పంచ్ సూర సునీతసమ్మయ్య, బీజేపీ నాయకుడు కౌశిక హరి, అయోధ్యసింగ్, కమాన్‌పూర్ జడ్పీటీసీ సంపత్ తదితరులు మద్దతు తెలిపారు. కుమార్ మృతదేహాన్ని పెద్దపల్లి మార్చురీలో భద్రపరిచారు. మంగళవారం కుటుంబ సభ్యులు ఇచ్చే ఫిర్యాదు మేరకు పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసుకుంటామని బసంత్‌నగర్ పోలీసులు తెలిపారు. కుమారుడు మృతి చెందిన సమాచారం మేరకు దుబాయ్ నుంచి బయలుదేరాడు. మృతుడి తండ్రి వచ్చేంత వరకు మృతదేహాన్ని మార్చురీలో ఉంచనున్నట్టు పోలీసులు తెలిపారు.

ఆరు వారాల్లో తేల్చండి

చెన్నమనేని పౌరసత్వంపై కేంద్ర హోంశాఖకు సుప్రీంకోర్టు ఆదేశం

వేములవాడ : వేములవాడ శాసనసభ్యుడు చెన్నమనేని రమేశ్ పౌరసత్వ వివాదంపై ఆరు వారాల్లో తుది నిర్ణయం తీసుకోవాలని సుప్రీం కోర్టు కేంద్ర హోం శాఖను ఆదేశించింది. తప్పుడు ధృవీకరణ పత్రాలతో చెన్నమనేని రమేశ్ భారతదేశ పౌరసత్వం పొందాడని వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ 2009 జూన్‌లో కేంద్ర హోంశాఖకు ఫిర్యాదు చేయడంతో ప్రారంభమైన ఈ కేసు ఎనిమిదేళ్ల కాలంలో వివిధ మలుపులు తిరిగింది. ఏళ్లుగా నానుతూ వస్తున్న ఈ కేసుపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్ నేతృత్వంలోని ధర్మాసనం 2016 ఆగస్టు 11న విచారణ జరిపి చెన్నమనేని రమేశ్ పౌరసత్వంపై మూడు నెలల్లోగా తమ నిర్ణయాన్ని హైదరాబాద్‌లోని ఉమ్మడి రాష్ట్రాల హైకోర్టుకు సమర్పించాలని ఆదేశించింది. అయితే తమకు మరింత గడువు కావాలని కేంద్ర హోంశాఖ కోరడంతో సుప్రీం కోర్టు అంగీకరించింది. అయితే ఈ గడువు కూడా పూర్తయినా కేంద్ర హోంశాఖ నుంచి స్పందన లేకపోవడంతో ఆది శ్రీనివాస్ మరోసారి సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీనిపై జస్టిస్ రంజన్ గొగోయ్ నేతృత్వంలోని ధ్విసభ్య దర్మాసనం సోమవారం విచారణ జరిపి వచ్చే ఆరు వారాలలో చెన్నమనేని పౌరసత్వ వివాదంపై తుది నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. దీంతో కదలిక లేకుండా ఉండిపోయిన ఈ వ్యవహారం మళ్లీ తెరపైకి వచ్చినట్లయింది.

వరకట్నం వేధింపుల్లో కేసు నమోదు

ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగొల్లపల్లికి చెందిన పెద్దమైసన్నగారి షార్వాణి తనను భర్త అశోక్ అదనంగా కట్నం తీసుకరమ్మంటూ వేధింపులకు గురిచేస్తున్నాడని పిర్యాదు రాగా భర్త అశోక్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. షార్వాణికి 14 ఏళ్ల క్రితం వివాహమైంది. అశోక్ గొల్లపల్లికి ఇల్లరికం వచ్చాడు. కొంత కాలంగా తన భర్త తనను అదనంగా రూ. 10 లక్షలు కట్నం తీసుకరమ్మని వేధించడంతో పాటు పీకలదాకా మద్యం తాగి చంపుతానని కత్తితో బెదిరించినట్లు బాధితురాలు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వృద్ధురాలి ఆత్మహత్య

ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన గుండారపు గాలవ్వ (60) అనే వృద్ధురాలు అనారోగ్యం భరించలేక సోమవారం ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన గాలవ్వ నాలుగేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతోంది. అంతే కాకుండా తన భర్త వెంకట్‌రెడ్డి సైతం అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో తీవ్ర మనస్తాపం చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి కుమారుడు వేణు పిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కల్తీ ఆహార పదార్థాలపై టాస్క్‌పోర్స్ దాడులు

● తయారీ చేసిన పదార్థాల సీజ్
● పోలీసుల అదుపులో నిర్వాహకుడు

సిరిసిల్ల రూరల్ : సిరిసిల్ల పట్టణంలో కల్తీ ఆహార పదార్థాలు, మసాలల తయారీ కేంద్రాలపై టాస్క్‌పోర్స్ పోలీసులు దాడులు కొనసాగిస్తున్నారు. సోమవారం పట్టణంలోని తారకరామానగర్ ప్రాంతంలోని కల్తీ ఆహార పదార్థాల తయారీ కేంద్రంలపై టాస్క్‌పోర్స్ ఇన్‌చార్జ్ ఉపేందర్, టౌన్ ఎస్సై శేఖర్‌ల ఆధ్వర్యంలో దాడులు చేశారు. గణేష్‌నగర్‌కు చెందిన వడ్డెపల్లి రాజేశం అనే వ్యక్త కొద్ది రోజులుగా తారకరామానగర్‌లో గది అద్దెకు తీసుకుని అల్లం, వెల్లుల్లి పెస్టులతో పాటు గరం మసాల, కొబ్బరిపోడిలను తయారీ చేస్తూ పట్టణంలోని దుకాణాల్లో విక్రయిస్తుంటాడు. ఇటీవల శాంతినగర్‌లోని మసాల తయారీ కేంద్రంపై టాస్క్‌పోర్స్ పోలీసులు దాడులు చేసి కల్తీ మసాలలను తయారీ చేసి ఓర్జీనల్ కవర్లలో ప్యాక్ చేసి విక్రయిస్తుండగా గుర్తించి సీజ్ చేసిన విషయం తెలిసిందే. సోమవారం తారకరామానగర్‌లో మరో ఆహార పదార్థాల తయారీ కేంద్రాన్ని ఎలాంటి అనుమతులు లేకుండా తయారు చేస్తూ విక్రయిస్తున్నాడని సమాచారం అందుకున్న టాస్క్‌పోర్స్, పోలీసులు ఆ కేంద్రాన్ని గుర్తించి దాడులు చేశారు. తయారీ కేంద్రంలో 3క్వింటాళ్ల అల్లం, వెల్లుల్లి పెస్టుతో పాటు ధన్యాలు, కొబ్బరిపోడి నిల్వలను స్వాధీనం చేసుకోని నిర్వాహకుడు రాజేశంను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి సోమవారం రాత్రి తహసీల్దార్ రాజు ఎదుట బైండోవర్ చేశారు.

విద్యుత్ చౌర్యానికి పాల్పడ్డ నిందితుడి అరెస్టు

గణేశ్‌నగర్: విద్యుత్ చౌర్యానికి పాల్పడ్డ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలానికి చెందిన శనిగరం రమేశ్‌ను ట్రాన్స్‌కో సీఐ బి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్‌ఐలు పీవీచారి, బి పర్శరాములు, పీసీ రవి అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. 25న శనిగరం రమేశ్ తన ఇంటికి మీటర్ లేకుండా విద్యుత్‌ను నేరుగా తీగలకు వైర్లు తగిలించి వాడుకుంటూ పట్టుబడడంతో మొదటి తప్పుగా భావించి కేసు నమోదు చేసి జరిమాన విధించినట్లు తెలిపారు.

ఈ నెల 26న మరల నిందితుడి ఇంటిని తనిఖీ చేయగా విద్యుత్‌ను వాడుకుంటూ పట్టుబడినట్లు ప్రకటనలో తెలిపారు. దీంతో అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

నిధులు లేవు.. విధులూ లేవు...

● నేడు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

కరీంనగర్ టౌన్: నిధులు... విధులు లేక జిల్లా పరిషత్ నానాటికి నిర్వీర్యమవుతున్నది. జడ్పీటీసీలు, ఎంపీపీలు ప్రజలకిచ్చిన హామీలను నిలబెట్టుకోలేక, వారు ప్రాతినిధ్యం వహించిన ప్రాంతాల్లో అభివృద్ధి పనులను చేపట్టలేకపోతున్నారు. కనీసం కళ్ల ముందు కనిపించే సమస్యలను కూడా పరిష్కరించలేక ఉత్సవ విగ్రహాలుగా మారుతున్నామని ఆవేదన చెందుతున్నారు. నిబంధనల మేరకు జడ్పీ స్థాయి సంఘ సమావేశాలు, సర్వసభ్య సమావేశాలను నిర్వహిస్తున్నప్పటికీ ఆయా సమావేశాల్లో చేసిన తీర్మానాలు అమలుకు నోచుకోవడం లేదు. అధికారులు మొక్కుబడిగా హాజరవుతుండడంతో సమావేశాలు నామమాత్రంగానే సాగుతున్నాయి. ప్రతి సమావేశంలో విద్య, వైద్యం, వ్యవసాయం, రైతాంగ సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సభ్యులు ఏకరవు పెడుతున్నా వాటికి పరిష్కారం లభించడం లేదు. మంగళవారం జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ అధ్యక్షతన జరిగే సమావేశంలో మళ్లీ ఇవే అంశాలపై చర్చ జరిగే అవకాశాలున్నవి.

● **రద్దయిన బీఆర్‌జీఎఫ్..**

స్థానిక సంస్థల్లో భాగమైన జిల్లా పరిషత్‌లకు ప్రభుత్వం ప్రత్యేకించి నిధులు కేటాయించక పోవడంతో అవి నిర్వీర్యం అవుతున్నాయి. గతంలో కేంద్రం నుంచి వచ్చే బీఆర్‌జీఎఫ్ నిధులు ప్రస్తుతం రావడం లేదు. ఆ పథకాన్ని ప్రభుత్వం రద్దు చేసింది. 14వ ఆర్థిక సంఘం ద్వారా ఇచ్చే నిధులను మొత్తం నేరుగా గ్రామ పంచాయతీలకే విడుదల చేస్తుండడంతో జిల్లా, మండల పరిషత్‌లకు నిధులు రావడం లేదు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుసటి ఏడాది నుంచి జిల్లా, మండల పరిషత్‌లకు నిధులు నిలిపి వేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఎస్ఎఫ్‌సీ గ్రాంటును మూడేళ్లుగా విడుదల చేయడం లేదు. ఈ గ్రాంటు ద్వారా కరీంనగర్ జిల్లా పరిషత్‌కు ఏటా 4 కోట్ల నిధులు రావాల్సి ఉండగా, గత ప్రభుత్వ హయాంలో విడుదల చేయల్సిన పెండింగు నిధులను మాత్రమే విడుదల చేశారు. అవి 30 లక్షల వరకు వచ్చాయి. బీఆర్‌జీఎఫ్, 14వ ఆర్థిక సంఘం ద్వారా జడ్పీకి కనీసం 38 నుంచి 42 కోట్ల వరకు నిధులు వచ్చేవి. అవి రాకుండా పోయాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గ్రానైట్ నిక్షేపాలు ఎక్కువగా ఉన్నాయి.

గుట్టలను గ్రానైట్ కోసం లీజుకు ఇవ్వడం వల్ల రాయల్టీ, లీజుల రూపేణా గడిచిన పన్నెండేళ్లలో ప్రభుత్వానికి జమ అయిన నిధుల్లో జడ్పీకి 120 కోట్ల రూపాయల వరకు రావాల్సి ఉండగా, 15 కోట్లు మాత్రమే వచ్చాయి. టీఎస్ఎండీసీ నిర్వహిస్తున్న ఇసుక రీచ్‌ల ద్వారా వస్తున్న ఆదాయంలో జడ్పీకి 20 శాతం నిధులు రావాల్సి ఉండగా, జిల్లాల విభజనకు ముందు 80 లక్షల రూపాయల వరకు వచ్చాయి. ఆ తర్వాత నిధులు రాలేదు. సాధారణ నిధి కింద కూడా నిధులు సక్రమంగా రావడం లేదు. జిల్లాలు వేరైనా తర్వాత జడ్పీ వేరు కాకపోయినా, ఆయా జిల్లాల నుంచి జడ్పీలకు జమ కావాల్సిన నిధులు జమ కావడం లేదు. దీంతో జిల్లా పరిషత్‌ల నిర్వహణ కష్టంగా మారింది.

● **సమావేశాలకే పరిమితం..**

ప్రతిమ అంబులెన్స్	2235465
అంతిమ సంస్కార్ అంబులెన్స్	2241208
బ్లడ్ బ్యాంకులు..	
సివిల్ ఆసుపత్రి	2240337
ప్రతిమ మెడికల్ కాలేజి	2216500/2216555
చల్మెడ మెడికల్ కాలేజి	2285565/2285130
సంజీవిని బ్లడ్ బ్యాంక్	2232343
లైఫ్ లైన్ బ్లడ్ బ్యాంక్	2265843
రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్	08786451199
	2233077

బ్రాయిలర్ ధరలు



	వెన్‌కాబ్	సుగుణ
ఫారం ధర	86.00	95.00
విత్‌స్కిన్	136.00	140.00
స్కిన్‌లెస్	170.00	170.00
బోన్‌లెస్	300.00	350.00

కోడిగుడ్ల ధరలు

రైతు ధర	(100)	340.00
రిటేల్	(100)	360.00

రైతు బజార్ ధరలు



పేరు	కిలో ధర. రూ.
టమాటలు	50.00
బెండకాయలు	40.00
పచ్చి మిర్చి	40.00
బీరకాయలు	40.00
కాకరకాయలు	40.00
ఉల్లి(తెల్లది)	25.00
క్యాబేజీ	30.00
వంకాయలు	50.00
బీన్స్	50.00
దొండకాయలు	40.00
గోరుచిక్కుడు	60.00
కూరఅలసంద	30.00
చిక్కుడు కాయ	50.00
కాలిఫ్లవర్	30.00
క్యారెట్	80.00
సొరకాయ(ఒకటి)	20.00
ఆలుగడ్డ	14.00
గంగవాయిలికూర	20.00
చుక్కకూర	40.00
చామగడ్డ	40.00
పాలకూర	50.00
తోటకూర	30.00
కొత్తిమీర	100.00
కీరదోసకాయ	40.00
మటన్(పొట్టేలు)	500.00

పప్పులు

శనగపప్పు	120.00
కంది పప్పు	100.00
పెసర పప్పు	80.00
మినప పప్పు	110.00
గోధుమ పిండి	32.00
గోధుమ రవ్వ	35.00
మైసూర్‌పప్పు	75.00
శనగ పిండి	130.00
చింతపండు	100.00
ఎల్లిగడ్డలు	160.00
అల్లం	60.00
చక్కెర	42.00

బియ్యం ధరలు (క్వింటాలుకు..)

రకాలు	పాతవి	కొత్తవి
బీపీటీ	4200	3800
హెచ్‌ఎంటీ	4400	3900
ఎర్రమల్లెలు	3000	2800
స్వర్ణమసూరి	3400	2500
జై శ్రీరాం	5000	4200



బులియన్



బంగారం
(24క్యారెట్లు) : 30,400
(22క్యారెట్లు) : 27,850
వెండి(కిలో) : 41,300

గోపాల్‌రావుపేటలో హరీష్‌రావుకు ఘనస్వాగతం

రామడుగు: గోపాల్‌రావుపేటలో సోమవారం మంత్రి హరీష్‌రావుకు టీఆర్ఎస్ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. పెగడపల్లి మండలంలో అభివృద్ధి పనులను ప్రారంభించడానికి మంత్రి రామడుగు మండలం మీదుగా వెళ్తుండగా స్థానిక ఎమ్మెల్యే బొడిగె శోభ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి,టీఆర్ఎస్ పార్టీ నాయకుడు బొడిగే శోభ, ఏఎంసీ చైర్మెన్ పూడురి మణెమ్మ, సర్పంచ్ దాసరి సత్తమ్మ, ఎంపీటీసీ దాసరి లక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు జూపాక కరుణాకర్, మీడియా ఇన్‌చార్జి మ్యాన మురళీధర్ ,నేరెల్ల రాజు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.


స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే

గ్రావీటి కెనల్‌లో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం అందించుటకు కృషిచేస్తానని మంత్రి హరీష్‌రావు హామీ ఇచ్చారు. గ్రామిటీ కెనల్ భూములు కోల్పోతున్న పట్టాఉన్న 40 మంది రైతులు సర్పంచులు ఒంటెల వెంకటరమణారెడ్డి, ములుగురి మల్లేశం, మాజీ ఎంపీపీ మామిడి తిరుపతిల ఆధ్వర్యంలో మంత్రిని కలిసి తమ భూములకు నష్టపరిహారం అందించాలని కోరారు. స్పందించిన మంత్రి పరిహారం అందించుటకు కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇచ్చారు.

విద్యుత్ అధికారులు వేధింపులు ఆపాలి

చొప్పదండి: విద్యుత్ అధికారులు సర్పంచులను వేధిస్తున్నారని, వెంటనే వేధింపులను ఆపాలని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొత్తూరి శంకర్ అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి విద్యుత్ బిల్లులు చెల్లించాలని అధికారులు వేదిస్తున్నారన్నారు. ఏడాది క్రితం సీఆర్ఎఫ్ నిధులతో గ్రామంలో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు ఇప్పటి వరకు బిల్లులు చెల్లించడం లేదని, వెంటనే బిల్లులు అందించాలన్నారు. సమావేశంలో సర్పంచులు గన్న శ్రీనివాస్‌రెడ్డి, పంతంగి ప్రభాకర్, నెరుమట్ల మల్లేశం, ముస్కు వెంకట్‌రెడ్డి, పురం అనిత, బత్తిని భూలక్ష్మి, గుండేటి అంజమ్మ, చంటి శారద, ఎన్నం మల్లీశ్వరిలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు పారితోషికం

చొప్పదండి: మండలంలోని రాగంపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో 8, 9, 10వ తరగతికి చెందిన 12 మంది విద్యార్థులకు నగదు పారితోషికాలను అందజేశారు. కుందేళ్ల రేణుక, స్మారకార్థం ఎంపీటీసీ సభ్యురాలు కుందేళ్ల కవిత ఒక్కొక్కరికి 500 రూపాయల చొప్పున 12 మందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చైతన్య విద్యార్థులను అభినందించిన కలెక్టర్

రామడుగు: మిషన్ ఎథికల్ ఇండియా ఆధ్వర్యంలో రామడుగు మండలం గోపాల్‌రావుపేటలోని శ్రీచైతన్య హైస్కూల్ నీతి కథల పోటీలను నిర్వహించారు. ఈ సం దర్భంగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించిన పిమాదవి, పీ శ్రీహిత, బి లావణ్య బీ మాధురిలను జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, కరస్పాండెంట్ కాసర్ల ఆనంద్ కుమార్, శ్వేత రెడ్డి తదితరులు అభినందారు.

వినాయక మండపాలలో ప్రత్యేక పూజలు


చొప్పదండిలో పూజలు చేస్తున్న భక్తులు

చొప్పదండి: చొప్పదండి మండల కేంద్రంలోని గణేశ్ మండపాలలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. గణపతి మండపాలలో భజన కార్యక్రమాలను నిర్వహించారు.

బీసీ గర్జన ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

సుభాష్‌నగర్: ఉమ్మడి జిల్లాలో 1988 నుంచి నేటి వరకు నిర్వహించిన బీసీఉద్యమాలతో రూపొందించిన బీసీ గర్జన ప్రత్యేక సం చికను సెప్టెంబర్ 25న ఆవిష్కరించనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సింహరాజు కోదండరాం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేశిపెద్ది శ్రీధర్‌రాజు తెలిపారు. సోమవారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నేటివరకు నిర్వహించిన ఉద్యమాలు, సాధించిన విజయాలతో పాటు అందులో పాల్గొన్నవారి వివరాలతో సంచిక రూపొందించిన ట్లు తెలిపారు. బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తంగళ్లపెల్లి రాజ్‌కుమార్, కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వేముల విష్ణుమూర్తి, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు రణధీర్ సింగ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగోజు శ్రీనివాస్, పాల్గొన్నారు.

3న జిల్లా అండర్-9 చదరంగ క్రీడాకారుల ఎంపిక

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లా చదరంగ సమాఖ్య ఆధ్వర్యంలో అండర్-9 జిల్లా చదరంగ క్రీడాకారు ల ఎంపిక పోటీలను సెప్టెంబర్ 3వ తేదీన నిర్వ హించనున్నారు. జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉ ద్యోగుల సంఘం భవనంలో పోటీలను స్విస్ లీగ్ పద్ధతిలో నిర్వహించనున్నామని జిల్లా చదరంగ సమాఖ్య అధ్యక్షుడు మోసం అంజయ్య తెలిపారు.

లబ్ధిదారుల ఎంపికకు అనూహ్య స్పందన


ఇంటర్వ్యూలకు కోసం క్యూ కట్టిన నిరుద్యోగులు

గంగాధర : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందించన్ను సబ్సిడీ రుణాల గ్రౌండింగ్ కోసం సోమవారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు నిరుద్యోగుల నుంచి అనూహ్య స్పందన లభించింది. మండలంలోని 23 గ్రామ పంచాయతీల నుంచి 15 వ తేదీ వరకు 167 మంది నిరుద్యోగులు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాల పొందడానికి వీలుగా దరఖాస్తులు చేసుకోగా, ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకున్న కొందరు నేరుగా ఇంటర్వ్యూలకు హాజరు అయ్యారు. 2017-2018 సంవత్సరానికిగాను ఎస్సీ కార్పోరేషన్ కింద సబ్సిడీ రుణాలు గ్రౌండింగ్ చేయడానికి వీలుగా మండలానికి లక్ష రూపాయకులు మొదలుకుని 10 లక్షల మేరకు వివిధ యూనిట్లకు కేటాయించడానికి వీలు కల్పిస్తూ మండలానికి మొత్తం 47 యూనిట్లను మంజూరు చేశారు.

అయితే బ్యాంక్‌ల వారిగా కేటాయించిన యూనిట్లకు ఆయా శాఖల బ్యాంకర్లు సబ్సిడీ రుణాల గ్రౌండింగ్ చేయడానికి వీలుగా లబ్ధిదారుల ఎంపిక ఇంటర్వ్యూలు నిర్వహించుకుని ఎంపిక ప్రక్రియను చేపట్టారు. ఈ ఎంపిక కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ బండు, బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

లక్షలు కాజేసింది..డబ్బులు ఇప్పించండి

గంగాధర : అధిక వడ్డీ అందిస్తానని మాయమాటలు చెప్పి లక్షలు కాజేసిన యువతి నుండి డబ్బులు ఇప్పించాలని కోరుతూ సోమవారం గంగాధర మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో బాధిత కుటుంబాల మహిళలు ధర్నా చేపట్టారు. బాధిత మహిళల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గంగాధర మండల కేంద్రానికి చెందిన పెంచాల జమున ప్రధాన సూత్రధారిగా వ్యవహరిస్తూ రాచకొండ తిరుపతి, కట్ల అన్నపూర్ణ, కట్ల కిరణ్‌తోపాటు కలిసి అధిక వడ్డీ ఆశ అందిస్తామని ఆశ చూపి సుమారు 50 లక్షలపైనే ఒకరికి తెలియకుండా మరొకరి వద్ద డబ్బులు తీసుకున్నారని బాధితులు వాపోయారు. నెల, 15 రోజుల వ్యవధిని పెట్టి లక్ష రూపాలు అందిస్తే 10 వేల నుంచి 15 వేల మేరకు అప్పుగా అందించే డబ్బు నుంచి తక్షణమే వడ్డిని అందించి మిగతా మొత్తం తీసుకుని వెళ్లడం, తిరిగి ఇవ్వకుండా సతాయిస్తూ వచ్చారని బాధితులు గోడు వెళ్లబోసుకున్నారు. ఎస్సై స్వరూప్ రాజ్ ధర్నా వద్దకు వచ్చి బాధిత మహిళలతో మాట్లాడారు. మోసం చేసిన వ్యక్తులపై ఛీటింగ్, చంపుతామని బెదిరించిన కేసు నమోదు చేశామని, అధిక వడ్డీని ఇస్తానని ఆశ చూపిన వ్యక్తుల వద్ద తాము డబ్బులు ఇప్పించడం కుదరదని, అన్యాయం జరిగిన వ్యక్తులు ఫిర్యాదు చేస్తే కేసులు నమోదు చేస్తామని వివరించారు.


బాధితులతో మాట్లాడుతున్న ఎస్సై స్వరూప్ రాజ్

రేకుల షెడ్డుపై నుంచి పడి రైతు మృతి

గంగాధర : గంగాధర మండలం కాచిరెడిపల్లి గ్రామానికి చెందిన దోర్నాల సత్యనారాయణరెడ్డి (36) అనే రైతు సోమవారం తన చేను వద్ద ఉన్న రేకుల షెడ్డు ఎక్కి ప్రమాదవశాత్తు కింద పడి ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడని స్థానిక ఎస్సై స్వరూప్ రాజ్ చెప్పారు. గ్రామంలో ఉన్న తన చేను వద్ద పొలం పనులు ముగించుకుని ఇంటి వస్తుండగా కొంత మేరకు చెడిపోయిన రేకుల షెడ్డును మరమ్మతు చేయడానికి ప్రయత్నించాడు. అయితే కాలు జారి కింద పడగా, నోట్లోకి, ముక్కుల్లోకి బురదవెళ్లి ఊపిరి ఆడక ఆపస్మారక స్థితికి చేరగా పక్కనే ఉన్న రైతులు ఆసుపత్రికి తరలింపు చేయగా, మార్గమధ్యలో మరణించాడని ఎస్సై తెలిపారు.

చెట్టును నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి

సుభాష్‌నగర్: మండలంలోని బొమ్మకల్ గ్రామంలోని ప్రభుత్వ భూమిలో గల సుమారు 70 సంవత్సరాల క్రితం నాటిన చింతచెట్టును నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన దొమ్మాటి బాబు కోరారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో డీఆర్‌వోకు వినతిపత్రం అందజేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పంచాయతీ పరిధిలోని మల్లయ్య చెరువు గట్టున గల చింత చెట్టును కొందరు వ్యక్తులు నరికి వేశారని ఆరోపించారు. అంతే కాకుండా చెరువు కట్టకు తూర్పున మత్తడి భాగంలో గల ప్రభుత్వ భూమిని ఆక్రమించడమే కాకుండా అందులో నిర్మాణాలు సైతం చేపట్టారని ఆరోపించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

గంగాధర : గంగాధర మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన దేవమ్మ అనే మహిళకు సోమవారం సీఎం రిలీఫ్ ఫండ్ కింద విడుదలైన చెక్కును ఎమ్మెల్యే బొడిగె శోభ పంపిణీ చేశారు. గంగాధరలోని క్యాంపు ఆఫీస్‌లో చెక్కును అందించగా, పేదలు ఆసుపత్రుల్లో చేయించుకున్న వైద్యానికి సంబంధించి సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సాయం పొంది ఆర్థికంగా చితికి పోకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ సర్పంచ్ గంద్ర విజయ, తదితరులు పాల్గొన్నారు.

రంగారావుపల్లిలో చిన్నారులకు రుబెల్లా టీకాలు

గంగాధర : గంగాధర మండలం రంగారావుపల్లి, కురిక్యాల గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు సోమవారం రుబెల్లా, తట్టు టీకాలను వేశారు. 9 సంవత్సరాల నుంచి 15 ఏళ్ల బాలబాలికలు టీకాలను వేసుకోవడం ద్వారా పలు ప్రయోజనాలు ఉన్నాయనే విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రహించి విధిగా టీకాలు వేయించాలని ఆయా గ్రామాల సర్పంచ్ పిలపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు నేరెళ్ల భూమాగౌడ్, బండ అన్న పూర్ణ, నాయకులు రవీందర్, హెచ్ఎం రాజిరెడ్డి, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

యువకుడికి రూ13 వేలు టోకరా

గంగాధర : బ్యాంక్ నుంచి కాల్ చేశాడని నమ్మి తన ఏటీఎంపై గల సీరిస్ నంబర్లు, పాస్ వర్డ్ సమాచారాన్ని అందించిన ఓ యువకుడు మోసపోయాడు. గంగాధర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ (ఎస్‌బిఐ) లో ఖాతా కలిగిన గంగాధర మండలం కొండాయపల్లి గ్రామానికి చెందిన కోల శేఖర్ అనే యువకుడి సెల్ ఫోన్‌కు 8677886288 అనే నంబర్ నుంచి సోమవారం కాల్ వచ్చింది.

బ్యాంక్ నుంచి మాట్లాడుతున్నానని నీ ఏటీఎం కార్డు బ్లాక్ అవుతుందని, కార్డు సీరిస్ నంబర్లు, పాస్ వర్డ్ చెపితే సరి చేస్తానని నమ్మబలికాడు. దీంతో నిజమే కావచ్చని నమ్మిన శేఖర్ తన బ్యాంక్ ఏటీఎంకు సంబంధించిన సమాచారాన్ని ఫోన్‌లో చెప్పడు. వెంటనే బ్యాంక్ ఖాతాలో నుంచి రూ. 13 వేలు విత్ డ్రా అయినట్టు సెల్ మెస్సెజ్ వచ్చింది.

ఖంగుతిన్న శేఖర్ ఏటీఎం కార్డు ద్వారా తన ఖాతా బ్లాలెన్స్ చెక్ చేసుకోగా రూ. 13 వేలు విత్ డ్రా అయినట్టు షీడ్ వచ్చింది. బ్యాంక్ మేనేజర్ వద్దకు వెళ్లి వివరించగా తాము చేసేదేమి లేదని, ఠాణాలో ఫిర్యాదు చేయామన్నారు. పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్నానని శేఖర్ తెలిపారు.

ఘనంగా మహా రుద్రాభిషేకం

రామడుగు: రామడుగు మండలం గోపాల్‌రావుపేటలో స్కై యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో సోమవారం రుద్రాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కొలిపాక కమలాకర్, గంగాయ్య, మహెష్, నరేష్, రాజు గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

The new Chairman of Railway Board?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. **Who is the winner of World Food Prize for 2017?**
1) David Grossman
2) Alvin Carl Plantinga
3) Yves Meyer 4) Akinwumi Adesina
5) None of these

2. **Find the correct statement?**
1) Ram Nath Kovind is the 14th President of India, assumed office on 25 July 2017.
2) Venkaiah Naidu is the 13th Vice-President of India, assumed office on 11 August 2017.
3) Justice Dipak Mishra is the 45th Chief Justice of India, assumed office on 28 July 2017.
4) Achal Kumar Jyoti is the 21st Chief Election Commissioner of India, assumed office on 6 July 2017. 5) All of the above

3. **Shanghai Cooperation Organisation (SCO) summit 2017 was held in Astana, Kazakhstan. Who is the President of Kazakhstan?**
1) Nursultan Nazarbayev
2) Almazbek Atambayev
3) Emomali Rahmon
4) Shavkat Mirziyoyev 5) None of these

4. **International Day Against Drug Abuse and Illicit Trafficking is observed on…**
1) June 26 2) July 26 3) August 26
4) September 26 5) October 26

5. **Which state government has launched an exclusive 24×7 helpline '181' for women?**
1) Andhra Pradesh 2) Karnataka
3) Kerala 4) Tamil Nadu 5) Telangana

6. **Which state chief minister has been chosen for the National Agriculture Leadership Award-2017 by the Indian Council of Food and Agriculture (ICFA) under the chairmanship of well known agriculture scientist Prof.M.S. Swaminathan?**
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Telangana 4) Maharashtra
5) Andhra Pradesh

7. **The ONGC board recently approved the acquisition (51.11% equity stake) of which of the following public sector companies?**
1) IOC 2) BPCL 3) HPCL 4) OIL 5) None

8. **Who is the author of the book "I am HIV positive, so what"?**
1) Ch.Pradip Kumar Singh
2) Jayanta Kalita 3) Arundhati Roy
4) Chetan Bhagat 5) Salman Rushdie

9. **At present the number of Regional Rural Banks (RRBs) in India?**
1) 36 2) 46 3) 56 4) 66 5) None of these

10. **The winners of Rajiv Gandhi Khel Ratna Award for 2017?**
1) Viswanathan Anand and Karnam Malleswari
2) Sachin Tendulkar and Mahendra Singh Dhoni
3) P.V.Sindhu and Dipa Karmakar
4) Jitu Rai and Sakshi Malik
5) Devendra Jhajharia and Sardara Singh

11. **The first regional office of New Development Bank (NDB) was opened in..**
1) Sao Paulo 2) Moscow 3) Mumbai
4) Shanghai 5) Johannesburg

12. **Who is the Pakistan's new High Commissioner to India?**
1) Shahid Khaqan Abbasi
2) Sohail Mahmood
3) Khawaja Muhammad Asif
4) Mamnoon Hussain
5) Khurram Dastgir Khan

13. **The Government of India's Disin vestment Target for 2017-18?**
1) Rs 42,500 crore 2) Rs 52,500 crore
3) Rs 62,500 crore 4) Rs 72,500 crore
5) None of these

14. **The Andhra Pradesh Grameena Vikas Bank(APGVB) is a regional rural bank sponsored by….**
1) State Bank of India 2) Andhra Bank
3) Syndicate Bank 4) Indian Bank
5) None of these

15. **Which of the following countries is NOT a member of G7 group?**
1) Germany 2) Britain 3) France
4) Italy 5) Sweden

16. **Who is the winner of Men's Singles in 2017 Rogers Cup?**
1) Alexander Zverev 2) Roger Federer
3) Pierre-Hugues Herbert
4) Nicolas Mahut 5) None of these

FOR ALL COMPETITIVE EXAMS

17. **Match the following?**

Summit	Hosting Place
A. G7 Summit 2017	(i) Taormina, Italy
B. G20 Summit 2017	(ii) Hamburg, Germany
C. SCO Summit 2017	(iii) Astana, Kazakhstan
D. APEC Summit 2017	(iv) Da Nang, Vietnam
E. BRICS Summit 2017	(v) Xiamen, China

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(v)	(i)	(iii)	(ii)	(iv)
3)	(iv)	(ii)	(i)	(v)	(iii)
4)	(iii)	(iv)	(ii)	(i)	(v)
5)	(i)	(ii)	(iii)	(iv)	(v)

18. **Which city will host the Summer Olympics in 2028?**
1) Rio de Janeiro 2) Tokyo 3) Paris
4) Los Angeles 5) None of these

19. **Who is Hun Sen?**
1) The Prime Minister of Singapore
2) The Prime Minister of Australia
3) The Prime Minister of Bhutan
4) The Prime Minister of Cambodia
5) The Prime Minister of China

20. **The new Chairman of Railway Board?**
1) Suresh Prabhu 2) Ashwani Lohani
3) K.K.Venugopa 4) Achal Kumar Jyoti
5) Rajiv Kumar

21. **Which of the following is the Super Regulatory Body and the idea to create was first mooted by the Raghuram Rajan Committee on Financial Sector Reforms in 2008?**
1) Reserve Bank of India (RBI)
2) Securities and Exchange Board of India (SEBI)
3) Insurance Regulatory and Development Authority of India (IRDAI)
4) Pension Fund Regulatory and Development Authority (PFRDA)
5) Financial Stability and Development Council (FSDC)

22. **Who occupies top place in the Forbes' list of highest paid female athletes of 2017, with $27 million in earnings between June 2016 and June 2017?**
1) Serena Williams 2) Maria Sharapova
3) Venus Williams 4) Martina Hingis
5) Garbine Muguruza

23. **World's largest Gold consuming country?**
1) China 2) India 3) USA 4) Turkey
5) None of the above

24. **Who resigns as MD & CEO of Infosys?**
1) Vishal Sikka 2) U.B.Pravin Rao
3) Natarajan Chandrasekaran
4) Rajesh Gopinathan 5) None of these

25. **Which of the following statements is correct regarding 2017 Global Retirement Index?**
1) This Index is published by French asset management company Natixis Global.
2) Norway topped the list followed by Switzerland and Iceland.
3) India was ranked last at 43rd position.
4) The index ranks 43 countries on the basis of four factors viz. the material means to live comfortably in retirement (Material Well-being); access to quality health services (Health); access to quality financial services to help preserve savings value and maximize income (Finances) and a clean and safe environment (Quality of Life).
5) All of the above

26. **Who is the President of Argentina?**
1) Mauricio Macri 2) Michel Temer
3) Raul Castro 4) Michelle Bachelet
5) Enrique Pena Nieto

27. **Which of the following statements is correct about Vice-President of India?**
1) The Vice-President of India (article 63) is the second-highest constitutional office in India after the President of India.
2) The Vice-President of India is also ex officio Chairperson of the Rajya Sabha.
3) The Vice-President is elected indirectly by members of an electoral college consisting of the members of both Houses of Parliament.
4) The Vice-President holds office for five years. 5) All of the above.

28. **As per Census 2011 Final data, India's Literacy Rate?**
1) 72.98% 2) 80.9% 3) 64.6% 4) 94%
5) 61.8%

29. **The day which is celebrated as the Good Governance Day in India is...**
1) 28 February 2) 21 April 3) 29 June
4) 31 October 5) 25 December

30. **Who is the new non-executive Chairman of Infosys?**
1) N.R.Narayana Murthy
2) Nandan Nilekani 3) S. Gopalakrishnan
4) S. D. Shibulal 5) Vishal Sikka

31. **Which of the following novel won the 2017 Man Booker International Prize?**
1) A Horse Walks into a Bar
2) The Vegetarian
3) A Brief History of Seven Killings
4) The Sellout 5) None of the above

32. **The Union government has recently hiked OBC creamy layer ceiling limit to how much for central government jobs?**
1) Rs 6 lakh 2) Rs 8 lakh 3) Rs 10 lakh
4) Rs 12 lakh 5) None of the above

33. **Who is the author of book "I Do What I Do: On Reform, Rhetoric & Resolve"?**
1) Urjit Patel 2) Raghuram Rajan
3) D.Subbarao 4) Y.V.Reddy
5) Bimal Jalan

34. **As per 2017 UNWTO report on least-visited countries, which is the least visited country in 2016?**
1) Tuvalu 2) Kiribati
3) Sao Tome and Principe
4) Montserrat 5) Comoros

35. **As per 2017 UNWTO report on most-visited countries, which is the most visited country in 2016?**
1) France 2) USA 3) Spain
4) China 5) Italy

36. **Who is the new Chairman and Managing Director of Air India?**
1) Rajiv Kumar 2) Rajiv Bansal
3) Shashi Shanker 4) Ashwani Lohani
5) None of the above

37. **The 8th World Renewable Energy Technology Congress summit was held in..**
1) New Delhi 2) Mumbai 3) Kolkata
4) Chennai 5) Bengaluru

38. **Rural Infrastructure Development Fund (RIDF) was set up by the Government in 1995-96 for financing ongoing rural Infrastructure projects. RIDF is maintained by..**
1) RBI 2) SBI 3) NABARD
4) NHB 5) None of these

39. **The current member countries of Asia Pacific Economic Cooperation (APEC)?**
1) 17 2) 19 3) 21 4) 23 5) None of these

40. **Which of the following countries has topped the sustainable development goals (SDGs) index 2017?**
1) Sweden 2) Denmark 3) Finland
4) Norway 5) None of the above

Answers

1) 4	7) 3	13) 4	19) 4	27) 5	35) 1
2) 5	8) 2	14) 1	20) 2	28) 1	36) 2
3) 1	9) 3	15) 5	21) 5	29) 5	37) 1
4) 1	10) 5	16) 1	22) 1	30) 2	38) 3
5) 5	11) 5	17) 5	23) 1	31) 1	39) 3
6) 3	12) 2	18) 4	24) 1	32) 2	40) 1
			25) 5	33) 2	
			26) 1	34) 1	

స్కాలర్‌షిప్స్

పోస్ట్ మెట్రిక్ స్కీమ్

మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు పిహెచ్‌డి వరకు అన్ని రకాల ఉన్నత విద్య అభ్యసించడానికి వీలు కల్పిస్తూ వారి ప్రతిభ ఆధారంగా ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన **పోస్ట్ - మెట్రిక్ స్కాలర్‌షిప్ స్కీమ్**కు ప్రకటన వెలువడింది. ఈ స్కీమ్‌లో బాలికలకు 30 శాతం రిజర్వేషన్ వర్తిస్తుంది.

అర్హత: గుర్తింపు పొందిన పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఇప్పటివరకు అన్ని తరగతుల్లో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2 లక్షల లోపు ఉండాలి.

రివార్డు: విద్యార్థులు అభ్యసించే కోర్సును అనుసరించి అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, మెయింటెనెన్స్ ఫీజు చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: www.b4s.in/edge/PMS21

మెరిట్ కం మీన్స్

మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, భారత ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న **మెరిట్ కం మీన్స్ స్కాలర్‌షిప్**నకు ప్రకటన వెలువడింది. అసమాన ప్రతిభ గల మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఆర్థికంగా తోడ్పాటు నందించేందుకుగాను ఈ స్కాలర్‌షిప్‌ను ఉద్దేశించారు.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాలల్లో టెక్నికల్ & ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్/ పన్నెండో తరగతి స్థాయిలో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2.5 లక్షలకు మించరాదు

రివార్డు: హాస్టల్ విద్యార్థులకు మెయింటెనెన్స్ అలవెన్స్ కింద ఏడాదికి రూ.10,000, డే స్కాలర్స్‌కు రూ.5000 ఇస్తారు. కోర్సు ఫీజు కింద రూ.20,000/ కళాశాల ఫీజు రెంటిలో ఏది తక్కువగా ఉంటే ఆ మొత్తాన్ని చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: www.b4s.in/edge/MCM9

ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?

అయస్కాంతత్వం

1. కిందివాటిలో ఫెర్రో అయస్కాంత పదార్థాలు కానివి ఏవి ?
ఎ) లోహాలు బి) మన
సి) వాయు డి) మిశ్రమ లోహాలు

2. అయస్కాంతం చుట్టూ అయస్కాంతత్వం-----
ఎ) ఏక మితీయం బి) త్రిమితీయం
సి) ద్విమితీయం డి) పైవేవీకావు

3. ఒక సమదైశిక యానకంలో B, μ_0, H, M ల మధ్య ఉన్న సంబంధం?
ఎ) $H = \mu_0[B + M]$ బి) $M = \mu_0[B + H]$
సి) $B = \mu_0[H + M]$ డి) $B - M = \mu_0 H$

4. అయస్కాంత అభివాహాన్ని ఏ ప్రమాణంలో కొలుస్తారు?
ఎ) ఆంపియర్/ మీటర్ బి) ఆంపియర్ - మీటర్
సి) వెబర్ డి) న్యూటన్ - ఆంపియర్ /మీటర్

5. సర్వ సమానాలైన మూడు దండయస్కాంతాలను ఒక త్రిభుజంగా అమర్చారు. ఒక్కోదానికి M అయస్కాంత భ్రామకం ఉంది. ఒక అయస్కాంత ఉత్తర ధృవాన్ని తరవాతి దాని దక్షిణ ధృవంతో కలిసేటట్లుగా అమరిస్తే ఫలిత అయస్కాంత భ్రామకం?
ఎ) 0 బి) $\sqrt{3}$ M సి) 3 M డి) $\sqrt{2}$ M

6. 400 యూనిట్ల అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని రెండు ముక్కలుగా విభజించారు. అయితే ఇపుడు ఒక్కో ముక్క అయస్కాంత భ్రామకం ఎంత?
ఎ) 100 బి) 200 సి) 300 డి) 400

7. ఒక దండయస్కాంతంలో తటస్థ బిందువులు, దాని మధ్య లంబరేఖ మీద లభించాలంటే దాని ఉత్తర ధృవాన్ని ఉంచాల్సిన భూమి ధృవం?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర

8. రెండు అయస్కాంత బలరేఖలు--------
ఎ) ఒక చోట కలుసుకోవాలి
బి) ఒకదానినొకటి ఖండించుకోవు
సి) ఎప్పుడూ సమాంతరంగా ఉండాలి
డి) లంబంగా ఉండాలి

9. అయస్కాంత ససెప్టిబిలిటీ ఉష్ణోగ్రత మీదగానీ, అనువర్తిత అయస్కాంత క్షేత్రం మీదగానీ ఆధారపడని పదార్థం?
ఎ) పారా అయస్కాంత బి) ఫెర్రో అయస్కాంత
సి) డయా అయస్కాంత డి) అనయస్కాంత

10. M అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని అర్ధ వృత్తాకారంగా వంచినపుడు దాని అయస్కాంత భ్రామకం-------
ఎ) M/π బి) M/ 2π సి) 4M/π డి) 2M/π

11. అయస్కాంతత్వానికి అసలైన పరీక్ష?
ఎ) వికర్షణ బి) ప్రేరణ
సి) ఆకర్షణ డి) ఏకస్పర్శ

12. ఒక సాధారణ ఇనుప ముక్కలో-----
ఎ) అయస్కాంత ద్వి ధృవాలు ఒక నియమిత దిశలో అమరి ఉంటాయి
బి) అయస్కాంత ద్వి ధృవాలు క్రమరహితంగా అమరి ఉంటాయి
సి) అయస్కాంత ద్వి ధృవాలు ఉండవు
డి) పైవేవీకావు

13. అయస్కాంతీకరణ తీవ్రతకు అయస్కాంతీకరణ క్షేత్ర తీవ్రతకు గల నిష్పత్తి?
ఎ) ప్రవేశ్యశీలత బి) అయస్కాంత తీవ్రత
సి) ససెప్టిబిలిటీ డి) అయస్కాంత ప్రేరణ

14. దండయస్కాంతం మధ్య లంబరేఖ మీద అయస్కాంత ప్రేరణ-----
ఎ) $B = (\mu_0 /4\pi)(2M/ d^3)$
బి) $B = (\mu_0 /2\pi)(M/ d^3)$
సి) $B = (\mu_0 /2\pi)(2M/ d^3)$
డి) $B = (\mu_0 /4\pi)(M/ d^3)$

15. లోడ్ స్టోన్స్ అంటే?
ఎ) ఇనుప ఖనిజాలు బి) వజ్రాలు
సి) ఆకర్షణ గల పదార్థాలు డి) బొగ్గు

16. విద్యుదయస్కాంతం తయారు చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) మెత్తని ఇనుము బి) గట్టి ఇనుము
సి) నికెల్ డి) ఫాస్పర్ బ్రాంజ్

17. కింది వాటిలో భిన్నంగా ఉన్న పదార్థం?
ఎ) నికెల్ బి) కోబాల్ట్
సి) క్రోమియం డి) ఉక్కు

18. ఆకర్షించే స్వభావం గల ఇనుప ఖనిజం?
ఎ) మాగ్నటైట్ బి) మాగ్నసైట్
సి) హెమటైట్ డి) జేలమైట్

19. శూన్యంలో అయస్కాంత ప్రవేశ్య శీలత(μ_0) = ----- హెన్రీ/ మీటర్
ఎ) $4\pi \times 10^{-7}$ బి) $4\pi \times 10^{7}$
సి) $2\pi \times 10^{-7}$ డి) 10^{-7}



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

20. ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?
ఎ) ప్రవేశ్య శీలత బి) అయస్కాంత సంతృప్తత
సి) రిటెంటివిటీ డి) అయస్కాంతత్వం

21. I, V, H ల మధ్య సంబంధం?
ఎ) $H = I + V$ బి) $H^2 = I^2 + V^2$

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్

సి) $I^2 = H^2 + V^2$ డి) $V^2 = I^2 + H^2$

22. ఏదైనా ఒక వైశాల్యంలో ఉన్న అయస్కాంత బలరేఖల సంఖ్య------
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత అభివాహం
సి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
డి) అయస్కాంత అభివాహ సాంద్రత

23. ఒక అయస్కాంత ధృవం, మరో అయస్కాంత ధృవాన్ని ఆకర్షించే లేదా వికర్షించే స్వభావాన్ని ఏమంటారు?
ఎ) ధృవసత్వం బి) అయస్కాంతత్వం
సి) అయస్కాంతీకరణం డి) ప్రవేశ్యశీలత

24. ఒక ధృవం నుంచి ఒక మీటర్ దూరంలో ఉన్న మరో సర్వ సమాన ధృవం 10^{-7} న్యూటన్ల బలంతో వికర్షిస్తే ఆ ధృవం ధృవసత్వం?
ఎ) 10^{-7} ఆంపియర్ - మీటర్
బి) 10^{7} ఆంపియర్ - మీటర్
సి) 1 ఆంపియర్ - మీటర్
డి) 1/ 10^{4} ఆంపియర్ - మీటర్

25. శూన్యంలో విలోమ వర్గ నియమం-------
ఎ) $F = (\mu/4\pi)\ (m_1\ m_2/r^2)$
బి) $F = (\mu_0/4\pi)\ (m_1\ m_2/r^2)$
సి) $(4\pi/\mu)\ (m_1\ m_2/r^2)$
డి) $F = m_1\ m_2/r^2$

26. ఒక ప్రదేశంలోని భూ అయస్కాంత క్షేత్రాన్ని నిర్ణయించే రాశులు
ఎ) భూ అయస్కాంత అయస్కాంత రాశులు
బి) భూ అయస్కాంత మూల రాశులు
సి) భూ అయస్కాంత దిశా రాశులు
డి) భూ అయస్కాంత ఉప రాశులు

27. భూమి లోపల ఊహించిన దండయస్కాంత ఉత్తర ధృవం ఏ భౌగోళిక దిశ వైపు ఉంటుంది?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర

28. అయస్కాంతంలో అయస్కాంతత్వం ఎక్కువగా ఉండే ప్రదేశం?
ఎ) ధృవాల వద్ద బి) మధ్యలో
సి) కేంద్రం వద్ద డి) పైవన్నీ

29. అయస్కాంత భ్రామకం ఎస్ఐ ప్రమాణం
ఎ) ఆంపియర్ - మీటర్ బి) ఆంపియర్ / మీటర్
సి) ఆంపియర్ / మీటర్ ^{2}
డి) ఆంపియర్ - మీటర్ ^{2}

30. ఆంధ్రప్రదేశ్‌లో B_0 విలువ?
ఎ) 0.25 x 10^{-4} టెస్లా బి) 0.39 x 10^{-4} టెస్లా
సి) 0.29 x 10^{-4} టెస్లా డి) 0.35 x 10^{-4} టెస్లా

31. కింది వానిలో యానకం ఆధారపడనిది?
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
సి) విలోమ వర్గ నియమం డి) పైవేవీకావు

32. ధృవసత్వం m, పొడవు 2l గల దండయస్కాంత భ్రామకం M ?
ఎ) m/2l బి) m x 2l
సి) 2l/m డి) 2m/l

33. భౌగోళిక ఉత్తర ధృవాన్ని చూస్తున్న ఒక దండయస్కాంత దక్షిణ ధృవం వల్ల ఏర్పడే తటస్థ బిందువుల సంఖ్య?
ఎ) 1 బి) 3 సి) 2 డి) 4

34. తటస్థ బిందువులు దండయస్కాంత మధ్య బిందువు 'o' నుంచి అక్షీయ రేఖపై 'd' దూరంలో ఉన్నపుడు అయస్కాంత భ్రామకం-----
ఎ) M = 390 d^3 ఆంపియర్ - మీటర్^{2}
బి) M = 250 d^3 ఆంపియర్ - మీటర్^{2}
సి) M = 210 d^3 ఆంపియర్ - మీటర్^{2}
డి) M = 195 d^3 ఆంపియర్ - మీటర్^{2}

35. స్వేచ్ఛగా వేలాడదీసిన దండయస్కాంతం సూచించే దిక్కులు?
ఎ) తూర్పు- పడమర బి) ఉత్తరం - దక్షిణం
సి) ఉత్తరం - తూర్పు డి) దక్షిణం - పడమర

36. 1 టెస్లా = -------గాస్
ఎ) 10^7 బి) 10^{-7} సి) 10^4 డి) 10^{-4}

37. అయస్కాంత వికర్షణకు లోనయ్యే పదార్థాలు?
ఎ) కాపర్ బి) బిస్మత్ సి) ఇనుము డి) ఎ, బి

38. అయస్కాంత ధృవాల ధృవసత్వాలు ఎలా ఉంటాయి?
ఎ) అసమానంగా
బి) కొన్ని సమానంగా, మరికొన్ని అసమానంగా
సి) సమానంగా డి) ఏదీకాదు

39. సాపేక్ష ప్రవేశ్య శీలత ప్రమాణాలు?
ఎ) హెన్రీ/ మీటర్ బి) హెన్రీ మీటర్
సి) ఉండవు డి) ఏదీకాదు

40. ఇనుప కడ్డీని అయస్కాంతంగా మారిస్తే దాని పొడవు?
ఎ) కొద్దిగా పెరుగుతుంది బి) పెరిగి తగ్గుతుంది
సి) కొద్దిగా తగ్గుతుంది డి) మారదు

41. భూమి భౌగోళిక అక్షానికి, అయస్కాంత అక్షానికి మధ్య గల కోణం?
ఎ) అవపాతం బి) దిక్పాతం
సి) అనుపాతం డి) క్షేత్ర తీవ్రత

42. భూ అయస్కాంత క్షేత్రం భూమి ఉపరితలం నుంచి ఎంత ఎత్తు వరకు విస్తరించి ఉంటుంది?
ఎ) 2,58,000 కి.మీ. బి) 2,85,000 కి.మీ.
సి) 5,28,000 కి.మీ. డి) 8,20,000 కి.మీ.

43. ఒకే అవపాతం గల ప్రాంతాలను కలుపుతూ గీసిన రేఖలను ఏమంటారు?
ఎ) ఐసోబార్లు బి) ఐసోక్లినిక్
సి) ఐసోగోనిక్ డి) ఐసోటోన్

44. పరమ శూన్య ఉష్ణోగ్రతను కొలిచేందుకు ఉపయోగించే అయస్కాంత ఉష్ణోగ్రత మాపకంలో దేనిని వాడతారు?
ఎ) నియాన్ బి) పాదరసం
సి) ద్రవస్థితిలోని హీలియం డి) ఆల్కహాల్

45. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జియో మేగ్నటిజం సంస్థ గల ప్రదేశం?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) ఢిల్లీ డి) చెన్నై

46. ఫెర్రైట్స్ అంటే?
ఎ) పారా అయస్కాంత పదార్థాలు
బి) ఫెర్రో అయస్కాంత పదార్థాలు
సి) డయా అయస్కాంత పదార్థాలు డి) ఎ, సి

సమాధానాలు

1) సి	9) సి	17) సి	25) బి	34) డి	43) బి
2) బి	10) డి	18) ఎ	26) బి	35) బి	44) సి
3) సి	11) ఎ	19) ఎ	27) బి	36) సి	45) బి
4) సి	12) బి	20) బి	28) ఎ	37) డి	46) బి
5) ఎ	13) సి	21) సి	29) సి	38) సి	
6) బి	14) డి	22) బి	30) బి	39) ఎ	
7) ఎ	15) సి	23) ఎ	31) బి	40) ఎ	
8) బి	16) ఎ	24) సి	32) బి	41) బి	
			33) సి	42) సి	

Jobs ఉద్యోగాలు

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ - **అసిస్టెంట్స్, అసిస్టెంట్ మేనేజర్స్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 264

అసిస్టెంట్ మేనేజర్
ఖాళీలు: 100 **ట్రైనింగ్ వ్యవధి:** ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబీఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వేతనం: నెలకు రూ.49,805

అసిస్టెంట్
ఖాళీలు: 164(తెలంగాణకు 5, ఆంధ్రప్రదేశ్‌కు 11 పోస్టులను కేటాయించారు)
ట్రైనింగ్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ స్కిల్ ఉండాలి.
వయసు: జూలై 1 నాటికి 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతనం: నెలకు రూ. 21,236
ఎంపిక: ఆన్‌లైన్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
ఆన్‌లైన్ ఎగ్జామ్‌కు కాల్ లెటర్ డౌన్‌లోడింగ్: సెప్టెంబరు 26 నుంచి
ఆన్‌లైన్ ఎగ్జామ్: అసిస్టెంట్ మేనేజర్‌కు అక్టోబరు 10న, అసిస్టెంట్‌కు అక్టోబరు 12న
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
వెబ్‌సైట్: www.lichousing.com

ఇండియన్ కోస్ట్ గార్డ్

ఇండియన్ కోస్ట్ గార్డ్ - **నావిక్ (జనరల్ డ్యూటీ) 10 + 2** ఎంట్రీ పోస్టులకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ (మేథ్స్, ఫిజిక్స్) లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులైన పురుషులు దరఖాస్తుకు అర్హులు.
వయసు: 18 నుంచి 22 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులకు సికింద్రాబాద్, విశాఖపట్నం కేంద్రాలను కేటాయించారు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
వెబ్‌సైట్: www.joinindiancoastguard.gov.in

సిఎస్ఐఆర్ - సిఇఇఆర్ఐ

సిఎస్ఐఆర్ - సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిఇఇఆర్ఐ) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 20

సైంటిస్ట్ **ఖాళీలు:** 16
వయసు: దరఖాస్తు నాటికి 32 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.77178


సీనియర్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 37 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.89832

ప్రిన్సిపల్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 45 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.135090
అర్హత: సంబంధిత విభాగంలో ఎంఇ/ ఎంటెక్/ పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అనుభవం, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ఇచ్చిన దరఖాస్తు ఫారం నమూనాను డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: Controller of Administration, CSIR - Central Electronics Engineering Research Institute, Pilani - 333031
వెబ్‌సైట్: www.ceeri.res.in

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



మంగళవారం 29- 8 -2017

ఉత్సాహంగా సాగిన జిల్లా స్థాయి కళాశాలల ఎస్‌జీఎఫ్ క్రీడలు

● వాలీబాల్‌కు 32 జట్లు హాజరు

● హ్యాండ్‌బాల్‌కు 60 మంది హాజరు

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లా జూనియర్ కళాశాలల క్రీడా సమాఖ్య అండర్-19 ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జూనియర్ కళాశాలల వాలీబాల్, హ్యాండ్‌బాల్ పోటీలు ఉత్సాహంగా సాగాయి. జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో సోమవారం నిర్వహించిన ఈ పోటీలను జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి బి లక్ష్మణ్, కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ క్రీడాకారులను పరిచయం చేసుకొని ప్రారంభించారు. పోటీల నిర్వహణను జిల్లా అండర్-19 ఎస్‌జీఎఫ్ కార్యదర్శి నాగేశ్వర్‌రావు పర్యవేక్షించగా, పోటీల నిర్వహణలో ఫిజికల్ డైరెక్టర్లు వెంకట్‌రెడ్డి, వీరేశం, శ్రీనివాస్, ఎన్ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

● వాలీబాల్ పోటీల విజేతలు సాహితీ, రుక్మాపూర్...

జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల విజేతలుగా బాలికల విభాగంలో సాహితీ జూనియర్ కళాశాల(ప్రథమ), టీఎస్‌డబ్ల్యుఆర్ఎస్ చింతకుంట (ద్వితీయ) జట్లు నిలిచాయి. బాలుర విభాగంలో టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ రుక్మాపూర్(ప్రథమ), తేజస్విని గంగాధర (ద్వితీయ) జట్లు నిలిచాయి. విజేతల జట్లకు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్‌రెడ్డి బహుమతులను ప్రదానం చేశారు.

తేనెల తేటల తెలుగు...





● ప్రాచీన భాషకు పట్టం కట్టాల్సిందే ● నేడు తెలుగు భాషా దినోత్సవం

కరీంనగర్ కల్చరల్: ఆణిముత్యాల్లాంటి గుండ్రని అక్షరాలు కలిగి లేఖన సంప్రదాయం కల విశిష్ట భాష తెలుగు. ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ అని ఆంగ్లేయులచే ప్రశంసలందుకున్న మన మాతృభాష తెలుగుకు ఎంతో ప్రాధాన్యం ఉంది. తెలుగులో ఉండే మాధుర్యాన్ని అవగాహన చేసుకుని పరదేశీయులు కూడా ఎంతగానో అభిమానించారు. తెలుగు భాషలో గ్రాంధిక వాదానికి స్వస్తి చెప్పి వ్యవహారిక వాదానికి నాంది పలికిన ప్రసిద్ధ భాష శాస్త్రవేత్త గిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించు కుని ఆగస్టు 29ని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటారు.

● తెలుగు మాగాణంలో గిడుగు అడుగులు..

భాషోద్యమ కారుడు గిడుగు రామమూర్తి 1863 ఆగస్టు 29న జన్మించారు. బీఏ పట్టా పొంది చరిత్ర అధ్యాపకుడైన ఆయన గిరిజన గ్రామాల్లోని పాఠశాలలో పని చేశారు. గ్రాంధిక భాష వాదులకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని నడిపి తెలుగు భాషకు జీవం పోశారు. సవరల జీవితంలో వెలుగు నింపడంతో పాటు ముఖలింగ క్షేత్ర ప్రాశస్త్యాన్ని ఆవిష్కరించడం ఆయన జీవన ప్రస్తానంలో కీలక మలుపు. తెలుగు - సవర, ఇంగ్లీష్ - సవర నిఘంటువుల్ని గద్య చింతామణి, వ్యాసావళి, నిజ సాంప్రదాయం వంటి గ్రంధాల రచనతో పాటు తొలి వ్యవహారిక భాషా పత్రిక తెలుగు పత్రికను 1919లో స్థాపించారు. తెలుగు భాషా సౌందర్యాన్ని సామాన్య ప్రజలకు సైతం అందించేందుకు సభలు నిర్వహించారు. కందుకూరి, గురజాడ వంటి సాహితీ వేత్తలతో కలిసి వర్తమాన ఆంధ్ర బాషా ప్రవర్తక సమాజాన్ని ప్రారంభించారు

●ప్రాచీన తెలుగుకు పట్టం కట్టాలి..

సిపి బ్రౌన్, ధామస్ మన్రో, కాలిన్ మెకంజీ వంటి విదేశీయులు మన మాతృభాషకు ఎంతోసేవ చేశారు. నేటి సమాజంలో తల్లిదండ్రులను అమ్మ, నాన్న అని పిలువడానికే ఇష్ట పడనంతగా మమ్మి డాడీ కల్చర్ ప్రభావితం చేస్తుంది.దురదృష్టవశాత్తు మాతృభాషను ప్రేమించ డానికి అనువైన పరిస్థితులు ఇవాళ లేవు. బెంగాళీలు తమిళులు స్వభాషాభి మానంతో వారి మాతృభాషకిచ్చిన ప్రాముఖ్యత మన భాషకు మనం ఇవ్వటం లేదన్నది నిత్య సత్యం. ఏది ఏమైనా మన భాషకు మళ్ళీ పట్టం కట్టాలంటే తెలుగు సాహిత్యంపై స్థూల అౌగాహన కలగాలంటే మాతృభాషపై ఆసక్తిని పెంచుకోవాలి. తెలుగులోని తీపిని, సోయగాన్ని రేఖా మాత్రంగా నైనా గ్రహించాలి. వ్యవహారిక భాషలోనే రచనలు కొనసాగాలి. పాలకుల్లో, ప్రజల్లో భాషాభిమానం పెరగాలి. భాషాభివృద్ధికి తగిన ప్రణాళికలు ప్రభుత్వ ఉత్తర్వులు, ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులోనే కొనసాగాలి. ప్రభుత్వం, ప్రజలు తెలుగు భాష పై మమకారంతో మరింత బాధ్యతతో వ్యవహరిస్తే తెలుగు వెలుగుతూ వెలుగునిస్తూ అంతర్జాతీయ ఖ్యాతినార్జిస్తుంది. అధికార భాషా సంఘం, తెలుగు అకాడమి, సాహిత్య అకాడమీ, భాషా సాంస్కృతిక శాఖ తెలుగు విశ్వ విద్యాలయం వంటి సంస్థలు ఉమ్మడి కార్యచరణ ప్రణాళికతో ప్రాథమిక స్థాయి నుంచే తెలుగు మాధ్యమంగా పటిష్ఠంగా అమలయ్యేలా చూడాలి.

నిర్బంధంగా అమలు చేయాలి..

● డాక్టర్ గండ్ర లక్ష్మణ్‌రావు, ప్రముఖ సాహితీవేత్త



మన మనసులోని భావాల్ని హాయిగా, ఆనందంగా పంచుకోవడానికి మాతృ భాష ఓ మంచి సాధనం. తల్లి చేతి గోరుముద్దలు, పాడే జోల పాటల వంటిది మాతృభాష.ప్రభుత్వం తెలుగు భాషను అధికార భాషగా నిర్బంధంగా అమలు చేయాలి.

ప్రపంచ భాషల్లో దేనికీ తీసి పోనిది తెలుగు భాష..

● డాక్టర్ నలిమెల భాస్కర్, బహుభాషా వేత్త, కేంద్రసాహిత్య అకాడమి అవార్డు గ్రహీత



మానవ జీవిత కాలమంతా ప్రేరణగా నిలిచేది తెలుగు భాష. వ్యక్తి ఆలోచన్ని సహజ పద్ధతిలో సులభ రీతిలో శాస్త్రీయంగా చెబుతుంది. అర్థవంతమైన తెలుగు భాష ప్రపంచ భాషల్లో దేనికీ తీసిపోనిది. అందరూ తెలుగులోనే మాట్లాడాలి.. రాయాలి

తెలుగు భాష వికాసానికి పునరంకితం కావాలి..



● డాక్టర్ కలువకుంట రామకృష్ణ, జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్, కవి

ప్రాథమిక స్థాయిలో ఇంగ్లీష్ కాన్వెంట్ స్కూళ్ల పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. తెలుగు మాట్లాడే పిల్లలపై జరిమానా విధించడం, హేళన చేయడం లాంటి విషయాల్ని తీవ్రంగా ఖండించాలి. 18 కోట్ల మంది తెలుగు ప్రజల్లో ఉన్న కొన్ని వేల మాండలికాల్ని మౌలిక పదాల్ని క్రోడీకరించాలి. ప్రజల వ్యవహారానికి భాష దూరం కాకుండా భాషా ప్రేమికులై తెలుగు భాష వికాసం కోసం పునరంకితం కావాలి.

తెలుగుకు సమున్నత స్థానం దక్కాలి..

● దాస్యం సేనాధిపతి, సాహితీ గౌతమి అధ్యక్షుడు, విమర్శకుడు



తెలుగు భాషకు సమున్నత స్థానం దక్కాలి. మన భాషను మనమే గౌరవించి బతికించుకోవాలి. తెలుగు మీడియం విద్యార్థులకు ఉద్యోగ వకాశాలు కల్పించాలి.